

నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు 12

ప్రకాశం బాపట్ల




జనసేన - తెదేపా జెండాలతో..



- జగన్‌రెడ్డి.. నీ తండ్రే నన్ను చూసి భయపడ్డాడు
- నా రాజకీయ అనుభవం ముందు నువ్వొక బచ్చా
- వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతాం
- ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు
- రాష్ట్రాన్ని చెరబట్టి సర్వనాశనం చేశాడు
- టిడిపి-జనసేనకు అడ్డువస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది
- పులివెందుల పంచాయితీలు ఇక్కడ సాగవు
- మీరు చొక్కాలు మడతపెడితే.. మా వాళ్లు కుర్చీలు మడతపెడతారు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హీరోలా పోరాడారని ప్రశంసలు
- ఏలూరి దెబ్బకి ఆమంచి ఇంటికి.. కథ కంచికి
- పర్చూరులో గ్రానైట్ వ్యాపారులను బెదిరించారు
- ఎమ్మెల్యే గొట్టిపాటిపై జరిమానాలతో ఇబ్బంది పెట్టారు
- వైకాపా కుట్రలు చేసినా పర్చూరు పోటెత్తింది
- ఇంకొల్లు బహిరంగ సభలో జగన్‌పై విరుచుకుపడిన చంద్రబాబు

# నీ తండ్రే భయపడ్డాడు.. నువ్వొక బచ్చా జగన్‌రెడ్డి

**జగన్‌రెడ్డి ఒక సైకో.. నా రాజకీయ అనుభవం ముందు ఒక బచ్చా.. బకాసురుడిలా రాష్ట్రంలో వ్యవస్థలను చెరబట్టాడు.. జగన్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యింది.. రాజకీయాలను జగన్ కలుషితం చేసి డబ్బు సంచులు, దౌర్జన్యాలు.. అధికార దుర్వినియోగం, అక్రమ కేసులు ఎన్ని పెట్టినా ప్రజా తిరుగుబాటును ఆపలేవు.. నీ తండ్రే నన్ను చూసి భయపడ్డాడు అంటూ ఇంకొల్లు రా.. కదలిరాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

సీఎం జగన్ ఒక సైకో అని రాష్ట్రాన్ని చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహించారు. శనివారం ఇంకొల్లు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'రా.. కదిలి రా' అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తిందని చెప్పారు. ఒక వైపు తెలుగుదేశం.. మరో వైపు జనసైన్యం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదేనని, అసలు అనుమానమే లేదని చెప్పారు. జగన్‌రెడ్డి పర్చూరు పౌరుషం చూడాలని సవాల్ విసిరారు. జగన్‌కు కౌంట్







డౌన్ ప్రారంభమైందని, ఇంకా 52 రోజులే మిగిలి ఉన్నాయన్నారు. 52 రోజుల తర్వాత టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతాం.. ఆగేదే లేదని హెచ్చరించారు. రాజకీయాలను జగన్ కలుషితం చేశారని.. అలాంటి వ్యక్తిని ఓడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### జగన్ నీ పార్టీ పని ఫినిష్.. పర్చూరు సభ చూస్తే నిద్ర పట్టదు

నీ పని, నీ పార్టీ పని ఫినిష్.. ధైర్యం ఉంటే పరదాలు కట్టుకుని తిరగడం కాదు.. స్వచ్ఛందంగా

మిగతా 6-7లో

# ఉద్యోగులను ఇబ్బంది పెట్టొద్దు

## జిపిఎఫ్, ఏపిజిఎల్ఐ, పిఆర్సీ, డిఏ బకాయిలను చెల్లించాలి

## కలెక్టరేట్ వద్ద ధర్నాలో జిల్లా జేఏసి చైర్మన్ శరత్‌బాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగులను ఇబ్బంది పెట్టొద్దు, ఉద్యోగులకు రావాల్సిన న్యాయబద్ధమైన జీపిఎఫ్, ఏపీజీఎల్ఐ, పిఆర్సీ, డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా జేఏసీ చైర్మన్ శరత్ బాబు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు ఒంగోలు తాలూకా కేంద్రంలో ఏపీఎన్జీవో పట్టణ సంఘ అధ్యక్షులు మంజేష్ ఆధ్వర్యంలో ప్రకాశం భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా జెఏసి చైర్మన్ కామ్రేడ్ శరత్ బాబు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్‌లు, ఏపీజీఎల్ఐ, పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ బిల్లులు, వైద్య సదుపాయం అందక ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాబోవు రోజుల్లో ఉద్యోగులకు రావలసిన అన్ని బకాయిలు చెల్లించకపోయినట్లయితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. 20వ తేదీన జిల్లా కేంద్రాలలో జరగనున్న ధర్నాను అన్నీ తాలుకాల నుండి ఉద్యోగులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ బాధ్యులు వెంకటేశ్వర్లు, ఆడిట్ శాఖ బాధ్యులు ఏడుకొండలు, పశు సమృద్ధి శాఖ రోజ్ కుమార్, ఇరిగేషన్ శాఖ నుండి కిషోర్, సునీల్ ఉపాధ్యాయ సంఘాలు రామాంజనేయులు, సుబ్బారావు, శ్రీనివాసరావు, అలాగే పంచాయతీరాజ్ అధ్యక్షులు సాగర్ రెడ్డి, మహిళా సంఘ రాష్ట్ర కన్వీనర్ మాధవి, కోటేశ్వరమ్మ, భారతి, ఉదయలక్ష్మి, శిరీష, తోట శీను, పట్టణ సంఘ కార్యదర్శి షరీఫ్, విజయ్, నాగరాజు, సాల్మన్ రాజు, రామాంజనేయులు, ప్రసన్న పాల్గొన్నారు.



# ఉనికి కోసమే ఉత్తుత్తి ఉద్యమాలు

## ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉనికి కోసమే కొన్ని ఉద్యోగ సంఘాలు ఉత్తుత్తి ఉద్యమాలు చేస్తున్నాయని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆరోపించారు. శనివారం ప్రకటన ద్వారా కొన్ని ఉద్యోగ సంఘాల తీరును వ్యతిరేకిస్తూ మాట్లాడారు. రాష్ట్ర ఉద్యోగుల హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం ఉన్నామని, ఉద్యోగుల దగ్గర నమ్మబలికి, ప్రభుత్వం దగ్గర భజనలు చేస్తూ, ఉద్యోగ హక్కులను కాల రాస్తున్నారన్నారు. గతంలో సంఘాల నాయకులకు ఉద్యోగుల సంక్షేమం ధ్యేయంగా ఉండేదని, హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిలబడి సాధించి పెట్టిన హక్కులను కాలరాసినటువంటి ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్న నాయకత్వాన్ని ఉద్యోగులు దూరంగా ఉంచాలన్నారు. ఉద్యోగుల హక్కులపై వీరికి పేటెంట్ రైట్స్ లేవని, వీరు సాధించింది ఏమీ లేకపోయినా బిల్డప్‌లు ఇచ్చుకుంటూ పబ్బం కడుపుకుంటూ, ఉనికి కోసం ఉత్తిత్తి చేస్తున్న ఉద్యమాల వల్ల ఉద్యోగులకు ఒరిగేదేంలేదని, ఉద్యోగ వ్యవస్థను చులకన చేసి హక్కులను అధోపాతాళాని తొక్కి వేశారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు స్పష్టం చేశారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈరోజు బాపట్ల జిల్లాలోని బాపట్ల మున్సిపల్ కమిషన్ కార్యాలయంలో ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్యాలయం విశాఖపట్నం డాక్టర్ కే ఎల్ ఎస్ రెడ్డి ఐ ఈ డి ఎస్ అధ్యక్షతన విశ్వకర్మ పథకం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా బి. విజయలక్ష్మి, డైరెక్టర్ ఏ పి ఎం ఎస్ ఎం ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వై.రామ కృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి,వందనం అసిస్టెంట్ మేనేజర్ సి ఎస్ సి, శివకృష్ణ ఎల్ డి ఎం, తమ్మాజీ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, పి.విజయ్ రెడ్డి, లాయర్ & ఎన్జీవో ప్రతినిధి హాజరయ్యారు. బాపట్ల జిల్లా పరి సరాల ప్రాంతాల నుండి 300 మంది కళాకారులు ఈ సదస్సులో పాల్గొని విశ్వకర్మ పథకం అమలు, ప్రయో జనాలు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఎం ఎస్ ఎం ఈ డి ఎఫ్ ఓ అధికారులు మరియు వారి సిబ్బంది ద్వారా పి ఎం విశ్వకర్మ దరఖా స్తులలో 60 మంది కళాకారులకు మరియు నమోదు చేసుకున్న అభ్యర్థులకు గుంటూరు నుండి బాపట్లకు వ్యాపార చిరునామా మార్చటం జరిగినది.

## నీటి సమస్య తీర్చకుంటే ధర్నా చేస్తా - గూడూరి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: గుక్కెడు మంచి నీళ్ల కోసం మా పోరాటం అంటూ గత వారం రోజులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయితీలలో మహిళలు తమ సొంత పనులు మానుకొని రోడ్లమీద ధర్నాలు చేయటం జరుగుతుంది ఈ సమస్యపై స్పందించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పార్టీ నాయకులతో కలసి స్థానిక గ్రామీణ ఇంజినీర్ ఉప కర్యలం నందు జేఈ శ్రీకాంత్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీటి ట్యాంకర్లు ఆపేయడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నీళ్ళు లేక మహిళలు బిందెలతో రోడ్డు ఎక్కే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో ట్యాంకర్ల గుత్తేదారులకు రావాల్సిన దాదాపు 30 కోట్లు ప్రభుత్వం విడుదల చేయలేకపోతుందా అని ఆయన ప్రశ్నించారు. సత్వరమే నీటి సమస్యపై చర్యలు తీసుకోకుంటే నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో ధర్నా చేపడుతామని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నోటీసులు సమంజసం కాదు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: విజయ వాడలో ఈనెల 18న జరిగే ఓటుఫర్ ఓపీఎస్ కార్యక్ర మానికి వెళ్లకుండా ఉద్యో గులకు ప్రభుత్వం నోటీ సులు ఇవ్వడం సమంజ సం కాదని ఏపీసీపీ ఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు.శనివారం పోలీసులు ఆయనకు నోటీసులు అందజేశారు. ప్రభుత్వం ఉపా ధ్యాయ,ఉద్యోగ వర్గాలను అణిచివేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆయన విమర్శించారు.

# బాపట్ల జిల్లా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

### విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా విజే తలకు కమిషనర్ చే నగదు పురస్కారం ప్రశంసా పత్రాలు అందజేత. బాపట్ల జిల్లాకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీ పరీక్షలో తమ సత్తా చాటారు. నిన్న విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సురేష్ కుమార్ చేతుల మీదుగా నగదు బహు మతి ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ సందర్భ ంగా కమిషనర్ మాట్లాడు తూ విద్యార్థు ల్లో ప్రతిభను పోత్సహియి చేందుకు ఎడ్యుకేషనల్ ఎపిఫనీ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న 'ఈఈఎం టీ%--%2024' (ఎడ్యుకేషనల్ ఎపిఫనీ మెరిట్ టెస్ట్) పరీక్ష తోడ్పడుతుందని అభినందించారు విజేతలకు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణ రావు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తదితరులు అభినందనలు తెలియజేశారు.బాపట్ల జిల్లా తరపున ప్రశంసలు పొందిన వారి వివరాలు పదవ తరగతి విభాగం లో బల్లికురవ జిల్లా పరిషత్ హై స్కూలుకు చెందిన చెన్నా ప్రగడ సత్యసాయి జతిన్ ప్రథమ స్థానంలోనూ మార్టూరు మండ లం బొబ్బేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన బత్తుల వెన్నెల ద్వితీయ స్థానం, నగరం మండలం ఉల్లిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన పాటి జ్యోతి రాసాయి మూడవ స్థానా లలో నిలిచారు.ఏడవ తరగతి విభా గంలో వేటపాలెం మండలం పందిళ్ళ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెం దిన బట్ట లలిత సాయి ప్రథమ స్థానం లో నిలవగా బల్లికురవ మండలం కొప్పె రపాడు హైస్కూల్ కు చెందిన బొంతు భగత్ లక్ష్మీ అమూల్యలు ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారు.

## చెరువు జమ్ములపాలెం మహా ప్రస్థానం నందు ఆధునిక పరికరాలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: పార్థివ దేహము శీతలీకరణ పరికరము, పవర్ జనరేటర్ సేవలు ప్రజల వినియోగం కొరకు చెరువు జమ్ములపాలెం హిందూ మహాప్రస్థానంలో ఏర్పాటు చేశారు.చెరువు జమ్మలపాలెం గ్రామంలో ఉన్న హిందూ మహాప్రస్థానం నందు పార్థివదేహము15 రోజుల వర కు శీతలీకరణ చేయి పరికరము మరియు పవర్ జనరేటర్ సదుపాయము ఏర్పాటు చేయుట అయినది. పవర్ జనరేటర్ ను కీర్తిశేషులు కరణం వెంకటేశ్వరరావు ధర్మపత్ని శోభారాణి జ్ఞాపకార్థం వారి కుమార్తెలు సమత మరియు రమ్య మూడున్నర లక్షల రూపాయలతో ఏర్పాటు చేసినారు. శీతలీకరణ చేయు పరికరమును దొప్పలపూడి శ్రీనివాసరావు ఒక లక్ష రూపాయలు, కాపు ఉదయ భాస్కర్ ఒక లక్ష రూ పాయలు, కీర్తిశేషులు కుర్ర పాపారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఒక లక్ష రూపాయలు దానం ఇచ్చి నారు.నేటి నుంచి చెరువు జమ్ములపాలెం గ్రామం చుట్టూ ఉన్న గ్రామాల వారు ఈ సదుపాయమును ఉపయోగించు కోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పంగులూరి గోపా లరావు,కరణం యగ్నేశ్వర రావు, మెట్ల సుబ్బారావు, మెట్ల కోటేశ్వరరావు, పువ్వాడ బసంత్, కనిగంటి శ్రీనివా సరావు, కరణం రవీంద్రబాబు, కుర్ర పుండరీకాక్షుడు పాల్గొన్నారు.

## గ్రామ దత్తత కార్యక్రమం రైతులకు ప్రయోజనకారిగా ఉంటుంది

**బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.శ్రీనివాస రావు**



బాపట్ల, మేజర్‌న్యూస్ గ్రామీణ ప్రాంతం యొక్క సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని పెంచడమే గ్రామ దత్తత కార్య క్రమం యొక్క ప్రధాన లక్ష్యమని బాపట్ల వ్యవసాయ కళా శాల అసోసియేట్ డీన్ డా.వి.శ్రీనివాస రావు అన్నారు. కావూ రువారిపాలెం గ్రామ దత్తత ప్రారంభోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కావూరువారిపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంద న్నారు. ఈ గ్రామ దత్తత కార్యక్రమం ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు చేకూరుతాయని, అధునాతన టెక్నాలజీ ద్వారా శాస్త్రీయ వ్యవసాయ నిర్వహణ, నాణ్యమైన విత్తనాల వినియోగం, మరియు ఎరువుల సమతుల్యత వంటి వ్యవ సాయ సంరక్షణ విధానాల పట్ల రైతులకు శిక్షణ ఇవ్వబ డు తుందన్నారు. ఇది పంటల మెరుగైన ఉత్పత్తికి దోహద పడు తుందన్నారు. రైతుల సమస్యలకు వారం వారం పరిష్కార మార్గాలు కూడా ఈ కార్యక్రమం ద్వారా సూచిం చబడ తాయన్నారు. వ్యవసాయ కళాశాల విస్తరణ విభాగ అధిపతి డా.ఎం. రమాదేవి, కోఆర్డినేటర్ డా.మండవ శ్రీనివా సరావు, డా. టి. ప్రశాంత కుమార్, వ్యవసాయ అధికారి సు మతి రై తులకు పలు సూచనలు చేశారు. తదనంతరం జరి గిన రై తు శిక్షణ కార్యక్రమంలో పశు పోషణలో మెళకు వల పై వెటర్నరీ డాక్టర్ కె. విజయ ప్రకాష్ మరియు మండల వెట ర్నరీ డాక్టర్ డా.శివారెడ్డి తదితరులు పశువులకు వైద్య పరీక్ష లు నిర్వహించి వాటికి తగిన మందులను అందించా రు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు రమణారెడ్డి, గ్రా మ రైతు లు, మహిళా రైతులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భీష్మాష్టమి సందర్భంగా భీష్మ పితామహుని బోధనలు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: భీష్మాష్టమి సందర్భంగా బాపట్ల పాత బస్టాండు వెంకటేశ్వరస్వామి దేవాలయంలో విష్ణు సహ స్రనామ పారాయణం,గోవింద నామాలు,విశ్వ హిందూ పరిష త్ బాపట్ల నగర మహిళా అధ్యక్షురాలు బండ్రెడ్డి రజని ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ తన కోపమే తన శత్రువు అనే విషయాన్ని భీ ష్ముడు పాటించాడని. కోపాన్ని విడిచి పెట్టి ఇతరులను క్షమి ంచాలని, వారి మీద కరుణ చూపించాలని సూచించా డు. ఏదైనా కార్యం తలపెడితే ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని అధిగమించి పనులు పూర్తి చేయాలి. తోటి వారి పట్ల ప్రేమ, దయ చూపించాలి. ధర్మానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ధ ర్మ మా ర్గంలో నడవాలని, కష్టపడి పని చేయాలని భీష్ముడు బోధి ంచాడు. అందరినీ రక్షించాలని చెప్పాడు అని భక్తుకు వివ రించారు.ఈ కార్యక్రమంలో నగర ప్రముఖ్ బూర్లే రత్త య్య, సింగారావు, మద్దుల వెంకటేశ్వర్లు, శేషగిరి, లాయర్ నట రాజ్, గృహలక్ష్మి, ప్రధాన అర్చకులు మూర్తి ఆలయ కమిటీ సభ్యులు జిడుగు సోమయ్యగారు భక్తులు పాల్గొన్నారు.

## వైసిపీ అరాచక పాలనకు చరమ గీతం పాడుదాం:వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గము నుండి ప్రజలు వేలాదిగా ఇంకొల్లు లో జరిగే రా కదలి రా కార్యక్రమునకు స్టువర్టు పురం గ్రా మం వద్ద నుండి భారీ బహిరంగ సభకు సుమారు 15వేల మంది బాపట్ల నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో వైసిపీ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని అన్నారు.వైసిపీ ప్రభుత్వం లో పంట కాల్వలు, మురుగు కాల్వలు బాగుచేయకపోవడం వలన రైతులు పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడ్డారు అన్నారు. రాష్ట్రము అభివృద్ధి చెందాలి అంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు.తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంకిర్ణ ప్రభుత్వం తోనే ప్రజలు సంతోషం గా వుంటారన్నారు.

## సేవియా నాయక్‌కు చంద్రశేఖర్ నివాళి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పుల్ల లచెరువు మండలం నరజాముల తండా సర్పంచ్ పెద్ద బాలు నాయక్ తండ్రి సేవియా నాయక్ అనారోగ్య కారణంతో ఆదివారం తమ స్వగృహంలో మృతి చెం దారు. విషయం తెలుసుకున్న ఎర్రగొం డపాలెం వైసిపి ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశే ఖర్ ఆయన పార్థివ దేహానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు ఉన్నారు.

## అందరి సహకారంతో నగరాభివృద్ధి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రధాన రహదారులపై శనివారం పారిశుద్ధ కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో రహదారులను, విధు లను సందర్శించిన గౌరవ గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ చెత్తను కేవలం మీకూ అందచేసిన డబ్బాలో వేసి చెత్త సేకరణను వస్తున్నా నగర పంచాయతీ రిక్షావారికి అందిం చాలి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలకు ఆమడ దూరంలో ఉంటాం. పారిశుధ్యం మెరుగుతో పాటు నగర పంచాయతీ పరిధిలోని అన్ని విభాగాల్లో ప్రజలకూ సత్వరమే పారదర్శకంగా సేవలు అందిస్తామని బకాయిలుగా ఉన్న ఇంటి పన్ను నీటి పన్ను ఖాళీ స్థలాల పన్నుల నగదు వసూలుకు సచివాలయ సిబ్బం ది, వాలంటీర్స్, బిల్ కలెక్టర్ల బృందంగా ఏర్పడి పన్ను గృహ యజమానుల వద్దకు వచ్చిన సమయంలో సిబ్బందికి సహ కరించిన పన్నులు చెల్లించి సహకరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ టపావలి, వార్డు శానిటేషన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ ఆవరణలో 1989 - 90వ సంవత్సరంలో పదవ తరగతికి చెందిన బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గిద్దలూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే, కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి పిడతల సాయి కల్పనా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అప్పటి విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీచర్ సుజాత, ఆమె భర్త రమణారెడ్డికి శాలువా కప్పిపూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిద్దలూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే, కాలేజీ కరస్పాండెంట్ పిడతల సాయి కల్పనా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు మన కళాశాలలో మళ్లీ కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు, కేసు నమోదు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణం కోవిలంపాడు గ్రామానికి మధ్యలో అక్రమంగా మద్యం తీసుకెళ్త న్నట్లు అందిన సమాచారం మేరకు మద్యం బాటిళ్లు కలిగిన వ్యక్తిని అరెస్టుచేసి 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని స్టేషనుకు తరలించి కేసు నమోదు చేసినట్లు యస్ఐ జి.ప్రేమ్ కుమార్ తెలి పారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ మండ లం లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్య లు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చా రు. యస్ఐ జి.ప్రేమ్ కుమార్ వెంట సిబ్బంది ఉన్నారు.

## రా కదలి రాకు కదిలిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంకొల్లు లో జరుగు రా కదలి రా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు కర్లపాలెం మండలం నుంచి ద్విచక్ర వాహనాలు ,ఆటో లు ,కార్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు వై .భూపతిరావు జెండా ఊపగా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో నక్కల వెంకటస్వామి ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య ,షేక్ బాజి ,కుంచాల నాగిరెడ్డి ,ఏడు కొండలు ,మహబూబ్ సుభాని, ఎల్లయ్య, మెరుగ రాజు ,జెట్టి ఇమ్మానియేలు ,దాసనగర్ యూత్ తదితరులు ఉన్నారు.

## పొగాకు బ్యారనీ దగ్ధం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సత్తుకుపాడు గ్రామంలో పోకూరి సుబ్బమ్మ చెందిన పొగాకు బ్యారనీ ఆకు కాలుతుండగా మొద్దు గొట్టంపై కర్ర జారిపడి పొగాకు అగ్నికి ఆహుతి అయిందని స్థానికులు చెబు తున్నారు. ఈ విషయం పొగా కు బారిని తగలబడటంతో టంగుటూరు అగ్నిమాపక కేంద్రాన్ని సమాచారం అందించారు అప్పటికే పొగాకు ఖాళీ బూడిదైంది. జరిగిన సంఘటన పొగాకు బోర్డు అధికారులకు సమాచారం అందించారు. సుమారు ఐదు లక్షలు ఆస్తి నష్టం సంభవించిందని నిర్వాకురాలు పోకూరి సుబ్బమ్మ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో విజేతగా సెయింట్ ఆన్స్ కాలేజీ జట్టు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆర్.వి.ఆర్, జే.సి గుంటూరులో జరిగిన స్పోర్ట్స్ ఫెస్ట్ -2024లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల వాలీబాల్ జట్టు విన్నర్‌గా నిలిచిందని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ తమ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించడం గర్వంగా ఉందని, కీడల్లో పాల్గొనే వారికి ఆత్మవిశ్వాసం, చురుకుదనం, వత్తిడిని ఎదుర్కొనే తత్వం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ వాలీబాల్ పోటీల్లో కళాశాల బి.టెక్ వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా నిలవడం ఏంతో సంతోషదాయకమన్నారు. అనంతరం కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పోటీలలో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా 24 కళాశాలల నుండి వాలీబాల్ జట్లు పాల్గొనగా, ఫైనల్ పోటీలో ఆర్.వి.ఆర్, జే.సి జట్టును ఓడించి విన్నర్స్‌గా నిలి చిందన్నారు. ఫైనల్స్ పోటీలో రెండు సెట్సులో భారీస్థాయి తేడాతో విజయం సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల జట్టులో రమణ, రేవంత్, మణి కుమా ర్, శివారెడ్డి, విష్ణు బాబు, తాతాజీ, సాయి కృష్ణ, ఆంధ్రూస్, తేజారెడ్డి, సాయి, సన్ని, మణికంఠలు పాల్గొన్నట్లు తెలిపారు. విన్నర్స్‌గా నిలిచిన ఈ జట్టు కు రూ.10వేలు బహుమతితో పాటు క్రీడాకారులకు వ్యక్తిగత సర్టిఫికె ట్స్, కప్పును బహుకరించారని తెలిపా రు. గెలుపొందిన జట్టుకు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమ ణమూర్తి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్.అనిల్ కుమా ర్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ తులసి, వివిధ విభాగాధిపతులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందన లు తెలిపారు.

## సచివాలయ, ఆరోగ్య కేంద్రం భవనాలను ప్రారంభించిన మంత్రి మేరుగ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎనికపాడు గ్రామంలో రూ 64.4లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున శుక్రవారం రాత్రి ప్రారంభించారు. రూ.43.6 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని రూ 20.8 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా గ్రామం లోని అంబేద్కర్ జ్యోతిరావు పూలే వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తలారి వెంకట్రావు అధ్యక్షత వహించగా వైసిపి గ్రామ అధ్యక్షుడు తలారి కోటయ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి జడ్పిటిసి, దుంపా రమణమ్మ, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపీపీ బి.విజయ, ఎండిఓ ఎం.శ్రీహరి, పిఆర్ ఏఈ పి.రవిబాబు, సచివాలయ స్థలదాత మాజీ సర్పంచ్ బి.వై.ప్రసాద్, మాజీ సర్పంచ్ బి.వెంకటసుబ్బయ్య సొసైటీ ఛైర్పర్సన్లు బి.శివరామయ్య, డి.యలమందారెడ్డి, సంతనూతపాడు సర్పంచ్ దర్శి నాగమణి, వీఆర్వో మరియ కుమార్, గ్రామ కార్యదర్శి ఎం.ప్రియాంక, ఎంపీటీసీ ఎల్.నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ వి.నారాయణమ్మ, వైస్ ఎంపీపీ టి.రాగమ్మ, గ్రామ నాయకులు డి.శివారెడ్డి, బి.రామచంద్రరావు, ఎం.సుబ్బారావు, జి.నరేష్, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి నా నివాసం గిద్దలూరులోనే : నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో గిద్దలూరు ఇన్చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఇక నుంచి తన నివాసం గిద్దలూరులోనే అని అన్నారు. నాన్ లోకల్ అనే మాటకు ఇక తావు లేదని గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. సీఎం జగన్ మాట ప్రకారం తాను గిద్దలూరు నియోజకవర్గానికి వచ్చినట్లుగా తెలిపారు. తాను గిద్దలూరు వైసిపి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తనపై సోషల్ మీడియాలో అధికంగా విమర్శలు వస్తున్నాయని కావాలంటే తమ కుటుంబం అక్రమాలకు పాల్పడి ఉంటే ఆర్టిఐ ఆక్ట్ ద్వారా నిరూపించాలని అన్నారు. ఇక గిద్దలూరు నియోజకవర్గంలో 40 వేలకు పైగా ఆర్మీ ఉద్యోగులు ఉన్నారని వారందరూ దేశ సేవకై అంకితమై ఉన్నారని వారికోసం సీఎం జగన్‌తో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేందుకు వారికి సదుపాయాలు కల్పించేందుకు ముందు ఉంటానని అన్నారు. అతి త్వరలో నియోజకవర్గ మొత్తం పర్యటించి కార్యకర్తలతో కలుస్తానని ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తానని అన్నారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో పాటు తనతో సీఎం జగన్ మాట్లాడి నియోజకవర్గలా మార్పిడి చేశారని అన్నారు. సీఎం జగన్ ఇచ్చిన ఆదేశాలను పాటించడంతో పాటు నియోజకవర్గంలో ప్రజ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేస్‌లో ముగిసిన సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్ చాప్టర్స్ ఆవిష్కరణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్ చాప్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగానికి సంబంధించి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ఐటీ రంగంలో డేటా సైన్స్‌కు అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు డేటా సైన్స్ విభాగాలలో ప్రవేశాలకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుణులు రంగాచారి అచ్యుతారామన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయన మాట్లాడుతూ డేటా సైన్స్‌లో, క్లౌడ్ కంప్యూటింగ్ లో ఉన్న ప్రాముఖ్యతను గురించి ప్రాముఖ్యతమైన సాంకేతికను క్లుప్తంగా వివరించి ఉద్యోగ అవకాశాల గురించి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజ నేయులు, డీన్ ట్రైనింగ్ అని ప్లేస్మెంట్స్ కె.రూప అకేష్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ విభాగాధిపతులు, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## చంద్రబాబు సభకు విశేష స్పందన

దర్శి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంకొల్లులో శనివారం సాయంత్రం తెలుగుదేశం నిర్వహించిన రా కదలిరా సభకు హాజరైన మన దర్శి నియోజకవర్గ జనసేన నేత గరికపాటి వెంకట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు జిల్లా తెలుగుదేశం నాయకులు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, నక్క ఆనందబాబు, అనగాని సత్యప్రసాద్, ఉండవల్లి శ్రీదేవి, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు రియాజ్ తదితరులు హాజరయ్యారు. దర్శిలో రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం ఎలా ముందుకు వెళ్లాలి. అంశాలపై మన గరికపాటి వెంకట్ నేతలతో చర్చించారు. చంద్రబాబు నాయుడుకి పుష్ప గుచ్చం ఇచ్చి మన గరికపాటి వెంకట్ ఆయనను సత్కరించారు.



## జనంతో 'గరికపాటి' మమేకం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని జననేత జనసేన నేత మన గరికపాటి వెంకట్ శనివారం సామాన్య ప్రజానీకంలో మమేకమై మీ వాడిని, మీలో వాడిని అంటూ కలిసి తిరిగారు. జనసేన పవన్ కళ్యాణ్ చిరంజీవి అభిమానులు మన గరికపాటిని చూసి సాదరంగా ఆహ్వానించడంతో నేను వస్తున్నాను అంటూ కురిచేడు రోడ్లను టీ స్టాల్‌లో వారితో పాటు టీ తాగుతూ వారి ఆదరాభిమానాలను సురగున్నారు. దర్శి నియోజకవర్గంలో సమస్యలు మనం అభివృద్ధికి వేయాల్సిన బాటలు గురించి వెంకట్ చర్చించారు. ప్రతి జనసైనికునికి నేను అండగా ఉంటానంటూ భరోసాని ఇచ్చారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఏర్పడిన జనసేన పార్టీలో నేను ఒక సైనికునిగా మీతో ఉంటాను మీ వెంటే నడుస్తానంటూ ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరించి వారి వివరాలు అడిగి నేనున్నానంటూ భరోసా నిచ్చారు. గరికపాటి వెంకట్‌తో పాటు జనసేన నేతలు కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ అభిమానులు నాయకులు పెద్ద సంఖ్యలో ఆ టీ స్టాల్ వద్ద చేరి వెంకట్‌కు అండగా ఉంటామని హామీ ఇవ్వడం దర్శిలో గరికపాటిక ఉన్న ఆదరణ నానాటికి పెరుగుతుందని ప్రత్యర్థులు హడలిపోతున్నారు. వెంకట్‌తో పాటు షేక్ లాల్ బాబు, నాగేశ్వరరావు తదితరులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు.




## పత్రికా ప్రకటన

కొల్లూరి రవీంద్ర (ఎం.ఎస్.సి) చదివి ఉన్నాను. సలకనూతల నుండి పొదిలి బైక్‌పై వస్తుంగా మార్గమధ్యలో నా పాస్‌పోర్ట్ పోయినది. పొదిలిలో జిరాక్స్ తీసుకొని వెళ్లేందుకు వచ్చే క్రమంలో పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా పాస్‌పోర్ట్ దొరికిన యెడల కొల్లూరి రవీంద్ర 99512 32661 నెంబర్‌కు సంప్రదించ గలరు.

# సామాన్యుల కష్టాలు తెలుసు: తాటిపర్తి చంద్రశేఖర్



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మీ వెంటేనే నేను ఉంటా మీ సమస్యను పరిష్కరిస్తారని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురు వారం ఆత్మీయ సమావేశమునకు ఇచ్చేయు సందర్భముగా మండలం లోని వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు భారీగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా ర్యాలీ ఏర్పాటు చేసి కార్యకర్తల జన సందోహం మధ్య భారీగా డిజె సౌండ్లతో బాణా సంచాలతో కార్యకర్తల కేరింతలతో ర్యాలీ ఉవ్వెత్తున ఎగసిపడి ంది. బస్టాండు కూడలిలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశం మండల వైసీపీ కన్వీనర్ ఓబుల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చంద్రశేఖర్ మాట్లాడు తూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ముఖ్యంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని నేను ఈ నియోజక వర్గానికి సమన్వయకర్తగా నియమించక మునిపే ఈ నియోజకవర్గ సమస్యలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరిగిం దని అందులో భాగంగానే ఈ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ స్థాయిలో , ఇతర మార్గాల ద్వారా ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరించాలో కొన్నిపరి ష్కార మార్గాలను సైతం తెలుసు కోవడం జరిగిందని ఈ సమస్యను నా సమస్యగా గుర్తించి మీలో ఒకడిగా ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా టాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందని గతంలో ట్యాంకర్ల ద్వారా ట్రాన్స్పోర్ట్ చేసిన యజమానుల కు బిల్లులు సైతం రాని పరిస్థితి ఉన్నం దున వారి సమస్య కోసం ప్రభుత్వంతో నేను గతంలో నుండే ప్రయత్నాలు సాగించి వాటి పరిష్కారం కొరకు చిత్తశు ద్ధితో పనిచేస్తున్నానని తెలిపారు. ఒకవేళ ఏదైనా ఆలస్యం జరిగిన తన సొంత నిధులతో సైతం సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్, జడ్పిటిసి భాస్కర్, సర్పంచ్ అరుణబాయి అన్ని పంచాయి తీల సర్పంచ్ లు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు భారీగా తరలివచ్చారు.

## ఉయ్యాలవాడ వర్ధంతి సభకు అన్నాకి ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతికోసం అమరత్వం చెందిన రోజు ఈనెల 22న విట్టా సబ్బరత్నం కళ్యాణమండపం కిషోర్ చిన్నపిల్లల ఆసుపత్రి పక్కన కనివిని ఎరుగని రీతిలో గురువారం మధ్యాహ్నం 2.30 నుండి వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం వైసీపీ సమన్వ యకర్త గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుని శనివారం తర్లుపాడు పర్యటనలో కలిసి పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు మాట్లాడుతూ కార్యక్రమానికి వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారా యణరెడ్డి సంఘసేవకులు, ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, కలసపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయుడోరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంజుమాన్ ఏ ఇస్లామియా జనరల్ బాడీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంజుమాన్ ఏ ఇస్లామియా సొసైటీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిపేలా సొసైటీ సభ్యులు కృషి చేయాలని బాపట్ల పట్టణ సీఐ శ్రీనివాసులు అన్నారు. ఈనెల 18న మార్కెట్ షాది ఖానా నందు బాపట్ల అంజుమాన్ ఏ ఇస్లామియా సొసైటీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో 11 సభ్యులతో ఉన్న కమిటీల 29 మంది అభ్యర్థులకు పట్టణ సీఐ అనేక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పోలింగ్,సాయంత్రం కౌంటింగ్ ఉన్న నేపథ్యంలో ముస్లిం సోదరులందరూ ఎటువంటి వివాదాలకు పాల్పడకుండా ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. చిన్నపాటి వివా దం జరిగిన సహించేది లేదని కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావర ణం లో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని సోదరులందరూ పోలీసులకు సహకరించి ఎన్నిక జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.రిటైర్డ్ తహసిల్దార్ వి. సత్యనారాయణ, రిటైర్డ్ తహసిల్దార్ తిరుమలశెట్టి వల్లయ్య ఎన్నికల అధికారిగా విధులకు హాజరవుతారని తెలిపారు.

## సంజీవని అనాధ వృద్ధాశ్రమానికి మోటార్ బహుకరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వృద్ధాశ్రమా నికి బావ బావమర్దుల బం ధం సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి అనుబంధం గిద్దలూరు కేంద్రంలోని పిఆర్ కాలనీలో ఉన్నటు వంటి సంజీవిని అనాధ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు చిన్నారులకు నీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్నటువంటి భావ బామ్మర్దులు సూరే సుబ్రహ్మణ్యం, లింగం రమణ, ఇంద్రాదేవి వినుకొండ గ్రామస్తులు దాతల సహకారంతో దాతల నుండి సేకరించినటువంటి డబ్బుతో సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి ఎలక్ట్రికల్ మోటార్‌ను బహుకరించారు. మోటర్‌ని చూడగానే వృద్ధులు ఆనందపడ్డారు సంతోషం వ్యక్తపరిచారు. సంజీవిని ఆశ్రమం నిర్వాహకులు మాట్లాడుతూ బావా బామ్మర్దులు ఇద్దరు జీవితకాలం మా ఆశ్రమానికి సపోర్ట్‌గా ఉండాలని కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీలో జోష్ పెంచిన చేరికలు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆదివారం ఐటివరం గ్రామపంచాయతీలో ప్రస్తుత ప్రభుత్వ పాలన నచ్చక విసుగు చెందిన వైసిపి కార్యకర్తలు ఐటివరంలోని 50 కుటుంబాలు ఆదాలపాకలోని 10 కుటుంబాలు గిరిజనులు టిడిపి పార్టీలో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువాళ్లతోటి పార్టీలోకి స్వాగతిస్తున్నామని ఎలక్షన్ బాబు తెలిపారు వచ్చే ఎన్నికలలో ఎర్రగొండపాలెంలో టిడిపి జెండా ఎగరడము జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను చిన్న చూపు చూస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగుదేశం- జనసేన ప్రభుత్వంలో మద్య ధరలను తగ్గిచండంతో పాటు 18 ఏళ్లు నిండిన మహిళలకు 'మహాశక్తి' పథకం కింద 'ఆడబిడ్డ నిధి'గా నెలకు రూ.1,500లు దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లచెరువు మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాదు, మాజీ మండల కన్వీనర్ సెనగ నారాయణరెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కాకర్ల కోటయ్య, ఐటివరం ఎంపీటీసీ గోవిందు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చేసుకుందాం టీడీపీ-జనసేన కూటమికి మద్దతు ఇవ్వండి



రేపల్లె, మేజర్‌న్యూస్: టీడీపీ-జనసేన కూటమికే ప్రజల మద్ద త్తు ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంను శనివారం మండల పరిధిలోని మోళ్లగుంట పంచాయతీ లో బాబు షూరూటి భవిష్యత్ గ్యారెంట్ ప్రో గ్రాం పెద్ద ఎత్తున నిర్వహించారు. టీడీపీ-జనసేన నాయ కులు ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ కరపత్రాలు పంచు తూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరా చక పాలనకు ప్రజలు చమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాల పేరుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విద్వాంసం సృష్టించారని విమర్శిం చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి గెలుపును ఎవ్వరు అపలేరన్నారు. బటన్ నొక్కి ప్రజలపై పన్నులు వేస్తూన్న ముఖ్యమంత్రి జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి కొక్కి లిగడ్డ వెంకటేశ్వరరావు, కర్రి శ్రీను,జనసేన రేపల్లె రూరల్ అధ్యక్షులు రేపల్లె జానకి రామయ్య, వడ్డీ లక్ష్మోజీ, శేరు నాగూర్, లంకె వెంకటేశ్వరరావు(డీలర్), లంకే రాజు, కొక్కిల గడ్డ రామారావు, పంతాని సాయికుమార్, కొలసాని రాము, రేపల్లె సురేష్, కమతం శివ తదితరులు పాల్గొన్నారు.

## చలో పర్చూరు కు తరలిన టీడీపీ శ్రేణులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు చేపట్టిన రా!కదలిరా! సభల నేపథ్యంలో బాపట్ల పార్లమెంటు పరిధిలోని పర్చూరు అసెంబ్లీ నియో జకవర్గంలో చేపట్టిన బహిరంగ సభ కు భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగు దేశం పార్టీ శ్రేణులుపలు శనివారం వాహ నాలలో తరలి వెళ్లారు.పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఇంకొల్లులో జరిగిన బహిరంగ సభకు వేమూరు నియోజకవర్గ పరిధిలోని భట్టిప్రో లు,వే మూరు, అమృతలూరు, చుండూరు, మరియు కొల్లూరు మండలాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు ఉదయం 10 గంటలకు ద్విచక్ర వాహనాలపై కార్లతోతరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే ము మ్మనేని వెంకటసుబ్బ య్య,తూను గుంట్ల సాయిబాబా, కుక్క ల వెంకటేశ్వర రావు,బొట్టు మల్లికార్జున రావు,యడ్ల జయసీ లరావు,కనపర్తి సుందర్రావు, ఆదిన బసవ పున్నయ్య, డొక్కు శ్రీనివాస రావులు,జంగం శ్యాం సన్,అన్వర్ వలి,ఇబ్రహీం బేక్, సుబ్బు, కుంచె హరి ప్రసాద్,లంకోజ్ మల్లేశ్వర రావు,గొరిపర్తికృష్ణ, తదితరులు ఉన్నారు.

## డి టి శ్రీదేవికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి వినతి




బాపట్ల,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షన ర్లు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, ఎన్.ఎం. ఆర్ డైలీ%డ% ఫుల్ టైం వర్కర్స్ పని చేస్తున్నారు. ఈ వర్గానికి చెందిన ప్రతి ఉద్యోగికి ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు ఉన్నాయి. 12వ పిఆర్సి కమిషన్ వేసినప్పటికీ నేటికీ ఏమాత్రం ప్రగతి లేదు. సంఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు ఉద్యోగు ల నుండి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి ప్రభు త్వానికి నివేదికను సమర్పించుటకు చాలా గడువు కావలసి ఉంటుంది.01-07-2023 నుండి పిఆర్సి అమలు కావాల్సి ఉంది.విపరీతంగా ధరలు పెరిగిపోయాయి కావున తక్షణ మే మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30% ప్రకటించాలి. అదేవిధంగా ఉద్యోగులు సొంత డబ్బును సబ్స్క్రిప్షన్ గా కడుతూ పి ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ లోన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్న నెలల తర బడి పెండింగ్లో ఉన్నాయి. సరెండర్ లీవ్ ఎన్క్యాష్మె ంట్, 11వ పిఆర్సి, డి ఏ బకా యిలు, టి ఏ %&% డి ఏ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్నాయి. తక్షణమే 25 వేల కోట్లు రూపాయల బకాయిలను చెల్లించాలని అనేకసార్లు ప్రాతినిధ్యంలో, ఏపీసివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశములు, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ఫలితాలు లేవు. కాంట్రా క్టు ఉద్యోగులను క్రమబద్ధీక˘రించే విష యంలోనూ నేటికీ ఒక స్పష్టత రాలేదు. ఉద్యోగ నియామకాల్లో ఎన్ ఎమ్ ఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం, ఔట్సోర్సింగ్, ఎం టి ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా నియామకమైన వారందరినీ క్రమబద్ధీ కరించాలని, డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలు అధికంగా ఉన్నాయి. రాష్ట్రం లోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యలు పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసు సమర్పించి ఏపీ జేఏసీ పక్షాన నేడు బాపట్ల తాలూ కా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు ఏపీ ఎన్జీవో ప్రెసిడెంట్, జి. ఇసాక్ సెక్రటరీ, చాంద్ భాషా ఏపీటీఎఫ్, వినయ్ కుమార్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, బడుగు శ్రీనివాసరావు ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు, అమర్నా థ్ ఎస్ టి యు అధ్యక్షులు, సి.హెచ్ సుబ్బారావు పెన్షనర్స్ అధ్యక్షులు, రామ్మోహన్ రావు ఎన్ఎంయు జిల్లా అధ్యక్షులు సభ్యు లు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించు కోవాలి

**- సి.డి.పి.ఓ విజయ కుమారి**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవ పాడు ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ కార్యాలయం నందు సి.డి.పి.ఓ బి.విజయ కుమారి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అంగ న్వాడీ కార్యకర్తలకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యాలయం నుంచి పురవీధుల గుండా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ విఘ్నేశ్వర ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కె.అంజమ్మ, ఎం.నాగలక్ష్మి, విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింల ఆత్మీయ సమావేశంలో నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్ట ణంలోని డాక్టర్ రఫీ ఆధ్వర్యం లో ముస్లింలతో గిద్దలూరు నియోజకవర్గ నూతన సమన్వ యకర్త కుందూరు నాగార్జున రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అదేవిధంగా దేశ చరిత్రలోనే ముస్లింలకు నాలుగు పర్సెంట్ అందించిన ఘనత ఒక రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని గిద్దలూరులో ముస్లింలు అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని రానున్న కాలంలో ముస్లింల అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు మరిన్ని రావాలంటే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమని తెలిపారు.

## మార్చి 9న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పోలీస్ అధికారులతో సమీక్ష మార్చి 9న జరుగు జాతీయ లోక్ అదాలత్ గురించి ఆరు మండలాలు గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారి పేట, అర్ధవీడు, కంభం మండలలలోని పోలీస్ అధికారు లతో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ సమీక్ష నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులలో ఇరువర్గాల వారితో మాట్లాడి సామరస్యంగా రాజీ చేయించాలని సూచించారు. ఎక్సైజ్ కేసులు కూడా రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డి.యస్.పి.షేక్. శహబాజ్ అహమ్మద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బ్యాంక్, రెవిన్యూ, బి.యస్.ఎన్.ఎల్ అధికా రులతో జాతీయ లోక్ అదాలత్ సమీక్ష నిర్వహించారు.

## కార్యకర్తలకు బిఎన్ భోజన వసతి



పర్చూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం ఇంకొల్లులో జరిగే జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డి రా కదలి రా బహిరంగ సభ కార్యక్రమానికి 10 వేల మంది టీడీపీ కార్యకర్తలతో భారీగా కదిలి నాగు లుప్పలపాడు గ్రామ చివరలో కార్యకర్తలకు సంతనూ తలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ భోజనాలు ఏర్పాటు చేశారు.

# మంత్రి సురేష్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండపి వైకాపా సమన్వయకర్త ఆదిమూలపు సురేష్‌పై కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి చేసిన అసత్య ఆరోపణలు మానుకోవాలని టంగుటూరు మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. కొండేపి రోడ్డులోని వైకాపా కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి తాడేపల్లిలో మాట్లాడుతూ మంత్రి సురేష్ కొండేపి నియోజకవర్గంలో దొంగ ఓట్లను నమోదు చేయించి రానున్న ఎన్నికలలో గెలవాలని కుట్రలకు తేరతీ సార్ అని ఆరోపించడం సమంజసం కాదన్నారు. ఎర్రగొండపాలెం నుండి వచ్చిన మంత్రి సురేష్ దొంగ ఓట్లతో గెలవాలని రాలేదని జగనన్న సంక్షేమ పథకాల ద్వారా కొండేపిలో వైకాపా గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తారని తెలిపారు. దొంగ ఓట్లు నమోదు చేయటం తమ పార్టీ విధానం కాదని ఆ అవసరం తమ పార్టీకి లేదని తేల్చి చెప్పారు. కొండేపి నియోజకవర్గంలో అధికారుల బదిలీల విషయంలో మంత్రి సురేష్ ఎలాంటి సంబంధం లేదని, ఎన్నికల ప్రక్రియలో భాగంగానే జిల్లా కలెక్టర్ అధికారులు బదిలీ చేసే విషయం ఎమ్మెల్యే స్వామికి తెలియదా అని ప్రశ్నించారు. రెండుసార్లు టిడిపి గెలిచింది కదా అని మల్ల టిడిపి గెలవాలని భ్రమలు చెంద వద్దని రానున్న ఎన్నికలలో కొండేపి నియోజకవర్గ ప్రజలు స్వామికి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. గత ప్రభుత్వంలో లెట్రిన్లు కుంభకోణంలో దొరికిపోయి సమాధానము లేకుండా మెన్నుకుండిపోయిన స్వామి ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలని లేనిచో తాము కూడా ఊరుకునేది లేదని రాఘవరెడ్డి తెలిపారు. మండల జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు మాట్లాడుతూ టంగుటూరులో జగనన్న ఇళ్ల కాలనీ లేఔట్లలో తమ పార్టీ నాయకులు ఎవరైనా అక్రమాలు, అవినీతిగా పాల్పడితే వారిపై విచారణ జరిపించి నేరం రుజువైన పక్షంలో వారిని పార్టీ నుండి బహిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై మంత్రి సురేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. త్వరలో జగనన్న లేఔట్‌లో జరిగిన అక్రమాలు పై అధికారులు విచారణ జరపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు ఉప్పలపాటి సత్యనారాయణ రాజు, కసుకుర్తి వెంకటేశ్వర్లు, కసుకుర్తి నవీన్, కొండపి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సురేంద్ర, రామకృష్ణ, బీసీ నాయకులు తన్నీరు చిన్న వీర నారాయణ, రాయవారిపాలెం నాయకులు కసుకుర్తి వెంకటేశ్వర్లు, వెలగపూడి నాయకులు గుంతోటి శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాలలలో దాగివున్న అంతర్గత నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఎగ్జిబిషన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏపీ.ఎస్.ఎస్.టి.ఎఫ్ ఫోరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోషల్ స్టడీస్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ"ప్రతిభా శ్చ పస్యంతి సర్వం ప్రజ్ఞావతం దియా" అన్నట్లు నేటి బాలలలో దాగివున్న అంత ర్గత నైపుణ్యాలు వెలికి తీయాలని ఒక్కో విద్యార్థిలో ఒక్కో ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే జీవితంలో ఉన్న స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు ,ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి జీ శేషు గోపాల్ హాజరయ్యా రు.ఇ వి ఎమ్,వి వి పెట్,కంట్రోల్ యూనిట్,బ్యాలెట్ యూ నిట్,భారత పార్లమెంట్, భట్టిప్రోలు బౌద్ధ స్తూపం, ఎర్రకోట, భారత నాయ వ్యవస్థ, బ్యాంకింగ్,చంద్రయాన్ -3 నాగార్జున సాగర్ ప్రాజెక్టు,కుతుబ్ మీనార్,ఎర్రకోట,తదితర మోడల్స్ తో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏపీ.ఎస్. ఎస్.టి.ఎఫ్ వ్యవస్థాపకులు,స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గుర్రం మురళీ మోహన్, ఎస్ కె సుబాని ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహి ంచడం జరిగిందన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎలక్ష న్ ఓటింగ్ మిషన్,చంద్రయాన్ రోవర్,ఇండియన్ పార్లమెం ట్ మోడల్,చంద్రయాన్ 3,పర్యావరణాన్ని పరిర క్షిద్దాం,ఋతువులు,సోలార్ పవర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు బహుమతులు పొందడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో టి యం రావు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకోటేశ్వరరావు, అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి పద్మారావు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ప్రజ్ఞా వికాసం పరీక్ష



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారత్ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ పరీక్షను భట్టిప్రోలు మండలంలో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ అన్నారు.పరీక్ష పేపర్ ను విశ్వశాంతి హై స్కూల్ కస్పాండెంట్ వెంకట్రావు,టిఎంరావు హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు రామకోటేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల విధానంలో చేసిన మార్పులు వలన విద్యార్థులలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళనలు పోగొట్టేం దుకు ప్రజ్ఞా వికాసం పరీక్ష దోహదపడుతుందని అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయుల చేత 100 ప్రశ్నలతో కూడిన ప్రశ్న పత్రం రూపొందించి ఈ పరీక్షను నిర్వహించడం జరిగింద న్నారు. పదో తరగతి విద్యార్థులు ఇటువంటి మోడల్ పరీక్ష లు రాయడం వల్ల మార్చి 18న జరిగే పబ్లిక్ పరీక్షల్లో పరీక్ష పేపర్ పట్ల అవగాహన పెంచుకొని సులభంగా రాయడానికి విలుపడుతుందని వాళ్ల ప్రతిభను మెరుగుపరు చుకునేం దుకు ప్రజ్ఞా వికాసం పరీక్ష దోహదపడుతు ందన్నారు. భట్టిప్రోలు మండలంలో 560 మంది విద్యార్థులు పరీక్షను రాశారని అన్నారు.ఈ పరీక్షలో భాగస్వామి అయిన విద్యార్థులకు సహకరించిన స్కూల్స్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ హెచ్ఎం ఫణి పార్థసారథి,టిఎంరావు ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయులు,ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్,శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత



కర్లపాలెం, మేజర్ న్యూస్ .ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి సహకారంతో బాపట్ల జిల్లాలో నృత్య కళా ప్రదర్శన (కళాఖాతర) ను నిర్వహించారు. గాయత్రి కల్చరల్ సొసైటీ కళ జాతర టీమ్ లీడర్ ఎం. నాగరాజు వారి 6 గురు బృంద సభ్యులతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో హెచ్ఐవి/ఎయిడ్స్, టిబి వ్యాధులపై, సుఖ వ్యాధులు ,ఆరోగ్య విషయాలపై కళాకారులు జానపద గీతాలతో వీధి నాటకాల ద్వారా కర్లపాలెం బస్టాండ్ సెంటర్ నందు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏపిశాక్స్ ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ జానీభాషా ,ఐసిటిసి కౌన్సిలర్స్ స్వాములు ,రాజేంద్రకుమార్ ,ఐసీటీసీ ల్యాబ్టెక్నీషియన్ ప్రసన్న ,గ్రామశిరి ఎన్ జివో పీఎం కె.వెంకట్రావు , సిబ్బంది ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాదరణ నాయకుడు అన్నా రాంబాబు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాజకీయ ఆరెంగేట్రానికి ముందు తల్లిదండ్రుల పేరిట ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని మానవసేవే మాధవసేవ అనే నినాదంతో సమాజ సేవలో పునీతుని నై మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న నన్ను 2009 ఎన్నికలలో ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి గుర్తించి గిద్దలూరు నియోజకవర్గానికి శాసనసభ్యునిగా గుర్తించి రాజకీయ భిక్ష పెట్టారన్నారు. దీంతో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీగా ఉండడంతో గిద్దలూరు ప్రజలు 2019 ఎన్నికల్లోరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వచ్చిన మెజార్టీ తర్వాత నన్ను రాష్ట్రంలో రెండవ స్థానంలో గిద్దలూరు ప్రజలు నిలబెట్టారని పేర్కొన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడులో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిల అధ్యక్షతన మండల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తలు అన్నా రాంబాబుకు ఘనస్వాగతం పలికారు. ముందుగా వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించుకొని తర్వాత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్, మండల జేసీసీ కన్వీనర్ కే రామాంజనేయ రెడ్డి, జంగం గుంట్ల ఎంపీటీసీ శరభ రెడ్డి, బి.పేట జడ్పిటిసి వెంకట్రావు, మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ డి నాగూర్ మీరావలి, ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు మండల మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాస్ రెడ్డి, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాస్ రెడ్డి, మీర్జా పేట సర్పంచి డి.కాశయ్య, పలువురు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ నేను నిజ జీవితంలో అంచలంచెలుగా ఎదుగుతూ సమాజ సేవ చేస్తూ ప్రజల మన్నులు పొంది ఈ స్థాయికి వచ్చానన్నారు.













# నీ తండ్రే భయపడ్డాడు.. నువ్వెక బచ్చా జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** వచ్చిన ప్రజలను చూడాలని చంద్రబాబు అన్నారు. జగన్ నీకు ఇవే చివరి రోజులు.. పర్చూరు సభను చూస్తే నీకు రాత్రులు నిద్రరాదు. నీ డబ్బు సంచులు.. నీ దౌర్జన్యాలు... నీ అధికార దుర్వినియోగం.. అక్రమ కేసులు ఆపలేవు. ప్రజల్లో నీ పాలనపై కసి, తిరుగుబాటు కనిపిస్తోంది. పోలీసులు పారాహుషారుగా ఉండాలి. పోయే ప్రభుత్వాన్ని మోస్తే మునిగిపోయేది మీరే. మేము మీటింగ్ పెడితే అడ్డుకుంటావా... పిచ్చి జగన్‌రెడ్డి. పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది. పర్చూరు సభ కోసం భూమి ఇచ్చిన కౌలు రైతు వెంకట నారాయణను అభినందిస్తున్నాం. ఒక బకాసురుడిని పర్చూరు పంపాడు.. పులివెందుల నుంచే నీ పతనం మొదలవుతుంది. నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా... జగన్ తండ్రే నాకు భయపడ్డాడు... అలాంటి బచ్చాకు నేను భయపడను. నన్ను పని చేయకుండా చేయడం నిన్ను పుట్టించిన వాడికి కూడా చేతకాదు. తండ్రిని అడ్డం పెట్టుకుని రూ. 43 వేల కోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ, ఈడీ చెప్పింది. ఎంత దోచుకున్నా ఈ మనిషిలో మార్పు రాలేదు. ఊరూరు తిరిగాడు. మీకు ముద్దులు పెట్టాడు.. తల నిమిరాడు.. మీరు కరిగిపోయి ఓట్లు వేశారు. మిమ్మలను అడ్డుకుంటాడు.. కాళ్లు పట్టుకుంటాడు. ఆ తర్వాత మీ కాళ్లు లాగేస్తాడు. ల్యాండ్, శాండ్, వైను, మైను ఏది దొరికినా వదిలిపెట్టడు ఈ బకాసురుడు. జగన్‌కు ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్నం భోజనం మైన్స్, రాత్రికి జే బ్రాండ్ మద్యం కావాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు.





## పులివెందుల పంచాయితీలు ఇక్కడ సాగవు

రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పులివెందుల పంచాయితీ చేస్తావా? మీరు చొక్కాలు మడతపెడితే మా వాళ్లు కుర్చీలు మడతపెడతారు అంటూ సీఎం జగన్‌ను హెచ్చరించారు. ఆనాడు నేను అనుకుని ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగేవాడా అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయాల ముసుగులో రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. టీడీపీ వచ్చాక పేదలను ఆదుకుంటామని, రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే ఏలూరి హీరోలా పోరాడారు

పర్చూరు రాజకీయాలు రాష్ట్రానికే స్టడీ కేస్ వంటివి అని నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పర్చూరులో కబ్జాలు, రౌడీయిజం, దాడులు చేశారు. పర్చూరులో దొంగ ఓట్లు నమోదు చేసి గెలుద్దామని భావించారు. 14 వేల ఫారం-7 దరఖాస్తులు పెట్టారు. కానీ పర్చూరులో మా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హీరోలా పోరాడాడు. ఏలూరి సాంబశివరావు వల్ల ఆమంచి ఇంటికి.. కథ కంచికి చేరింది. పర్చూరు గ్రానైట్ వ్యాపారులపై కేసులు పెట్టి వేధించారు. అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి గ్రానైట్ వ్యాపారులను బెదిరించారు. గొట్టిపాటి రవికుమార్‌కు రూ.350 కోట్ల జరిమానా విధించారు. ఇక, బాపట్ల ఎంపీ ఉన్నాడు. కబ్జాలు, బెదిరింపులు, సెటిల్మెంట్లు.. ఇవే అతడికి తెలిసింది. చెరుకు తోటలు కాల్చడం తప్ప బాపట్ల ఎంపీకి ఏం తెలుసు? అమరావతి రోడ్లపై మట్టిని కూడా దొంగిలించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు రియల్ సినిమా చూపిస్తారు.

## రైతును రాజు చేయడం టిడిపి, జనసేన లక్ష్యం

బటన్లు నొక్కుతున్నానని చెప్పే జగన్ మద్యపాన నిషేధంపై ఎందుకు బటన్ నొక్కలేదు? అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు అన్నారు. మరి ఆ బటన్ ఎందుకు నొక్కలేదు? అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. వైసీపీ పాలనలో ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం తగ్గింది. జగన్ పాలనలో ప్రజల తలసరి ఆదాయం పడిపోయింది. రైతును రాజు చేయడం టీడీపీ-జనసేన ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, వేమూరు ఇన్‌ఛార్జి నక్కా ఆనందబాబు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఇన్‌చార్జ్‌వేగేశన నరేంద్ర వర్మ, కొండపి ఇన్‌చార్జ్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, చీరాల ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య, సంతనూతలపాడు ఇన్‌చార్జ్ బిఎన్ విజయ్‌కుమార్,ఎమ్మెల్సీ చిరంజీవి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, రాదే గ్రూప్ చైర్మెన్ దగ్గుమళ్ల ప్రసాదరావు, టిడిపి రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, కనిగిరి ఇన్‌చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, దర్శి జనసేన ఇన్‌చార్జ్ గరికపాటి వెంకట్, టిడిపి, జనసేన నాయకులు భారీగా పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా వైసిపి వేధింపులు, నిర్లక్ష్యానికి బలి

### భవిష్యత్తును తీర్చిదిద్ద గల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు

### తెలుగుదేశం ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కావాలి

### తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



రాష్ట్ర ప్రజలంతా వైసిపి పాలనలో వేధింపులకు బలయ్యారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు శనివారం పర్చూరు నియోజకవర్గ ఇంకొల్లు గ్రామంలో తారకరామా విజయభేరి ప్రాంగణంలో రా.. కదిలి రా సభలో ఆయన ప్రసంగించారు. ఐదేళ్ల కాలంలో రైతులు బడుగు బలహీన వర్గాలు, ముస్లిం మైనారిటీలు, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వేధింపులు నిర్లక్ష్యానికితీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో రైతులకు ఏ రకమైన సబ్సిడీ యంత్రాలు లేవన్నారు. కనీసం నీరు కావాలన్నా అడగినా, ఏ అధికారి నుంచి గాని ప్రభుత్వం నుంచి కానీ స్పందన లేదన్నారు. మన ప్రాంతం కొమ్మమూరు కాలువ నాగార్జునసాగర్ వాటర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా నీటి విషయంలో భగవంతుడిపై భారం వేసి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వంలో తక్కువ నీరున్న సరే చంద్రబాబు ఒక ప్రణాళిక బద్ధంగా పని చేయడం ద్వారా తక్కువ నీరున్న ఎక్కువ పంట పండించగలిగే ధైర్యం, ధైర్యాన్ని ఆరోజు రైతాంగానికి ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ దన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు లేవు ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు లేవు... ప్రభుత్వం మద్యంతో వ్యాపారం చేస్తుంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. రెండు నెలల్లో జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచించి ఇప్పటివరకు పాలన ఎలా సాగిందో... జగన్‌రెడ్డి పాలనలో ఏం జరిగిందో తెలుగుదేశం పార్టీ పాలనలో ఏం జరిగిందో... ఏ పాలన మంచిదో ప్రజలే ఆలోచించాలన్నారు. మన కోసం పరితపించే వ్యక్తి తెలుగుజాతి.. పదికాలాలపాటు బాగుండాలని చెప్పి తపన పడిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి ఆత్మస్థైర్యాన్ని ధైర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లి మనకు గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నో విధాలుగా అధికారంలో ఉన్న అపోజిషన్లో ఉన్న ఈ జాతి కోసం నిరంతరం పడితపించిన వ్యక్తి పరిశ్రమించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. అది పెట్టాలి మన భవిష్యత్తును తీర్చిదిద్ద గల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దానికోసం ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై నడుం బిగించాలన్నారు. ప్రజలనుకుంటే ఏదైనా సాధ్యం సీఎం జగన్మోహన్ రెడ్డి కుర్చీ మడతపెట్టి లోపల పెట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాలు, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 7 నియోజకవర్గాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దానిలో ఈ ప్రాంత ప్రజలు కీలకం కావాలని పిలుపునిచ్చారు. లక్ష మందితో సభ విజయవంతానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.





## 170 సీట్లు పక్కా...

### అఖండ విజయంతో చంద్రన్నను అసెంబ్లీకి పంపిద్దాం

### అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

### ఇంకొల్లు 'రా కదిలిరా' సభలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి ఉద్వేగ ప్రసంగం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి 170 సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధీమాను వ్యక్తం చేశారు. రాక్షస పాలనలో అవమానానికి గురైన చంద్రన్నను అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఇంకొల్లు 'రా కదిలి రా' సభలో గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉద్వేగంగా ప్రసంగించారు. అబద్ధపు హామీలలో గద్దెనెక్కి రాష్ట్రంలో రాక్షస పాలన సాగించిన జగన్‌ను రోజులు దగ్గర పడ్డాయన్నారు. బహిరంగ సభలో చొక్కా మడత పెట్టి ప్రసంగాలు చేస్తున్న జగన్‌కు ప్రజల చేతుల్లో గుణం పాఠం ఖాయన్నారు. సైకిల్‌కు గుద్ది, జగన్‌ను ఇంటికి పంపిద్దామని పిలుపునిచ్చారు. అవమానికి గురైన అధినేత నారా చంద్రబాబు నాయుడ్ని అఖండ మెజార్టీతో గెలిపించి గర్వంగా అసెంబ్లీకి పంపిద్దామని అన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన ఉమ్మడి కూటమి 170 సీట్లు రావడం ఖాయమని గొట్టిపాటి ధీమాను వ్యక్తం చేశారు.













## వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

### నరేంద్రవర్మ ఆధ్వర్యంలో వేలాదిగా సభకు తరలివచ్చిన ప్రజలు

### 'రా.. కదలిరా సభలో బాపట్ల తెదేపా ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ



ఓటు అనే ఆయుధంతో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ పిలుపు నిచ్చారు. ఇంకొల్లులో జరిగిన రా కదలి రా సభకు బాపట్ల నియోజకవర్గం నుంచి ప్రజలు వేలాదిగా, స్టూవర్టుపురం నుంచి భారీగా సుమారు 15 వేల మంది నరేంద్రవర్మ ఆధ్వర్యంలో సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పంట కాల్వలు, మురుగు కాల్వలు బాగు చేయకపోవడం వలన రైతులు పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడ్డారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ప్రభుత్వంతోనే ప్రజలు సంతోషంగా వుంటారని తెలియజేశారు.

# గరటయ్య, కృష్ణ చైతన్య పై వైసిపి క్యాడర్ అసంతృప్తి

**- పార్టీ మారడం వల్ల వైసీపీకి నష్టం లేదు - మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు**

పంగులూరు, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే గరటయ్య, కృష్ణ చైతన్య తెలుగుదేశం పార్టీలో చేరడం వల్ల వైయస్సార్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని వైయస్సార్సిపి మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పులి కం కోటిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని స్థానిక పంగులూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు మాట్లాడుతూ గరటయ్యకు అద్దంకి ఇంచార్జి ఇచ్చిన తరువాత మొదటినుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులను కార్యకర్తలను దూరం పెట్టారన్నారు గతంలో టిడిపి నాయకులతో ఉన్న సంబంధాలతో వారికి వైసిపి కండువా కప్పి నాయకులుగా చేసి వారికే పదవులు కట్టబెట్టారన్నారు కృష్ణ చైతన్య ఇన్చార్జి అయిన తర్వాత అంతకుమించి అన్నట్లుగా పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వర్గాలను తీసుకువచ్చి అసలైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలను ఇబ్బందులు గురి చేశారన్నారు. తండ్రి కొడుకులు పార్టీ మారడం తో పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ పులి కం కోటిరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగన్ ప్రభంజనంలో కూడా గరటయ్య వైఎస్సార్సీపీ పార్టీ తరపున పోటీ చేసి 13 వేల ఓట్లతో



ఓడిపోయాడని దీన్నిబట్టి పార్టీ క్యాడర్ లో గరటయ్య పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. మండల బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కరరాజు మాట్లాడుతూ పార్టీ వాళ్లు సమిష్టిగా పనిచేసే అద్దంకి నియోజకవర్గం నుండి హనిమిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టర్ పల్లపు రాము, ఎంపీపీ తేల నాగమ్మ వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ బెజ్జం శ్రీనివాసరెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు లోకి రెడ్డి కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఆంజనేయులు, మండల నాయకులు గాదె బ్రహ్మారెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, గోపాల్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి





పంగులూరు, మేజర్న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. జె.పంగులూరు మండలం అలవలపాడు గ్రామ వాస్తవ్యులు కోమటి వీరాంజనేయులు , లక్ష్మి దంపతుల కుమార్తె వివాహం అద్దంకిలోని కామేపల్లి కళ్యాణ మండపం నందు జరుగుగా ఈ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులు స్వాతి, నాగార్జున'లను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గుంటుపల్లి గ్రామ వాస్తవ్యులు పూసుకూరి హరిబాబు సునీత దంపతుల కుమార్తె వివాహం పురస్కరించుకొని వధువు నవ్య'కు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకి పట్టణంలోని ఎస్.బి.ఐ కాలనీ నవ్య రెసిడెన్సీ నందు బాచిన మురళీధర్ శ్రీమతి అనురాధ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు చిఎలఎసౌ:-హర్షిత'కు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## చీమకుర్తిలో వేగంగా జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు

**– 3323 మందికి 2632 మందికి పూర్తి, 653 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి**

**– పిడతలపూడి, జి.ఎల్.పురం, నేకునంబాదులో రిజిస్ట్రేషన్లు పూర్తి**

**– వివరాలను తెలియజేసిన చీమకుర్తి తహశిల్దారు సురేష్**

చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి పట్టణం, రూరల్ పరిదిలో 3323 మందికి గాను 2632 మందికి నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయటం జరిగిందని చీమకుర్తి తహశిల్దారు సురేష్ తెలియజేశారు. చీమకుర్తి మండలంలోని పిడతలపూడి, జి.ఎల్.పురం, నేకునంబాదు పరిదిలో రిజిష్ట్రేషన్లు ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. చీమకుర్తి పట్టణంలోని నాలుగు జగనన్న లే అవుట్లల్లో 1648 మందికి గాను 1383 మందికి రిజిస్ట్రేన్లు పూర్తికాగా మిగిలిన 265 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉందన్నారు. నిప్పట్లపాడు పరిధిలో 87 మందికి గాను 82 మంది పూర్తి, 5 మంది రిజిస్ట్రేషను చేసుకోవాల్సి ఉంది. దేవరపాలెంలో 80 మందికి గాను 72 మందికి పూర్తి, 8 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది. చంద్రపాడులో 17 మందికి



చీమకుర్తి తహశిల్దారు సురేష్ (ఫైల్ఫోటో)

గాను 15 మందికి పూర్తి, ఇద్దరు రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, నేకునంబాదులో 21 మందికిగాను 21 మంది రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవటం జరిగింది. మంచికలపాడులో 104 మందికి గాను 95 మందికి పూర్తి, 9 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది. గోనుగుంటలో 172 మందికి గాను 118 మందికి పూర్తి, 54 మందికి రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది. ఆర్.ఎల్.పురంలో 127 మందికి గాను, 61 మందికి పూర్తి, 66 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది. ఎర్రగుడిపాడులో 46 మందికి గాను 36 మందికి పూర్తి, 10 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది. పి.నాయుడుపాలెంలో 152 మందికి గాను 145 మందికి పూర్తి, 7 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది. రంగసాయిపురంలో 54 మందికి గాను 27 మందికి పూర్తి, 27 మందికి రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, ఇలపాపులూరులో 100 మందికి గాను 63 మందికి పూర్తి, 37 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, బూదవాడలో 80 మందికి గాను 52 మందికి పూర్తి, 28 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, రామచంద్రాపురంలో 108 మందికి గాను 96 మందికి పూర్తి, 12 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, పిడతలపూడిలో 32 మందికి గాను, 32 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవటం జరిగింది. చినరావిపాడులో 90 మందికి గాను 71 మందికి పూర్తి, 19 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, బండ్లమూడిలో 34 మందికి 28 మందికి పూర్తి, 6 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, పల్లామల్లిలో 226 మందికి గాను 152 మందికి పూర్తి, 74 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, పులికొండలో 73 మందికి గాను 59 మందికి పూర్తి, 14 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంది, జి.ఎల్.పురంలో 27 మందికి 27 మంది రిజిస్ట్రేన్లు పూర్తి, తొర్రగుడిపాడులో 45 మందికి గాను 7 మందికి పూర్తి కాగా 38 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉందని తహశిల్దారు సురేష్ తెలియజేశారు.

## జిల్లా ఎస్పీ పరమేశ్వర్ని కలిసిన జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్న్యూస్: నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్గా బదిలీపై వచ్చిన పి.పరమేశ్వర్ రెడ్డిని శనివారం ఒంగోలు వారి కార్యాలయంలో కలసిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## 22న నెల్లూరులో పార్లమెంట్ క్లస్టర్ సమావేశానికి తరలి రావాలి

**- బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పిలుపు**

ఒంగోలు, మేజర్న్యూస్ : ఈనెల 22వ తేదీన నెల్లూరు జిల్లాలో జరగనున్న 5 పార్లమెంట్ బిజేపి క్లస్టర్ -4 సమావేశానికి ఒంగోలు అసెంబ్లీ నుండి పార్టీ శ్రేణులు తరలి రావాలని బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఒంగోలులో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన నెల్లూరులో జరుగు ఐదు పార్లమెంటుల బిజెపి క్లస్టర్ 4 సమావేశానికి మధ్యప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒంగోలు అసెంబ్లీ నుండి 1000 మందికి తగ్గకుండా బిజెపి



నాయకులు, కార్యకర్తలు నెల్లూరుకు తరలి రావాలని కోరారు. ఈ నెల 24వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై స్పందిస్తూ అమరావతిలో ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైన అరాచక పాలనకు రెండు నెలల్లో ప్రజలు చరమ గీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈనెల 20వ తేదీన జగన్ మోహన్ రెడ్డి ఇళ్ల పట్టాల పంపిణీకి ఒంగోలుకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. ఒంగోలు ఎమ్మెల్యేగా 5 సార్లు గెలిచిన బాలినేని ఒంగోలు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చూపాలని యోగయ్య యాదవ్ సూటిగా ప్రశ్నించారు. ఒంగోలు ప్రజలను బాలినేని ఓటు అడిగే హక్కుల లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, ఎస్సీ మోర్చా జోనల్ ఇంఛార్జి పి. మోజేష్, వోబిసీ మోర్చా జిల్లా అద్యక్షులు తానికొండ సురేష్ యాదవ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పి. దామోదర్, ఐ. సీతారామయ్య, ఏ. అనీల్, గుర్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన మద్యం

పంగులూరు, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా పంగులూరులో మద్యం ఎక్కువ గొంతు ఎండిపోయి ప్రాణాలు పోగొట్టుకున్న యువకుడు. పంగులూరు మండలంలోని జనకవరం గ్రామానికి చెందిన నూతలపాటి సుబ్బారావు (26) చిన్న వయసులోనే తండ్రి చనిపోవడంతో పెద్దవాడైన తర్వాత తల్లికి చేదోడు వాదోడుగా ఉండాల్సిన సుబ్బారావు, తల్లి మాట లెక్కచేయకుండా మద్యానికి బానిసై, నిత్యం మద్యం మత్తులో ఉండేవాడు. ఇదే క్రమంలో శుక్రవారం పంగులూరులోని శివాలయం పడమర వైపు పొలాల్లో మద్యం సేవించి, మద్యం మత్తులో



రాత్రి పొలాల్లోనే పడుకున్నాడు. శనివారం పొలం పనులకు వచ్చినవారు మృతి చెందిన సుబ్బారావును చూసి పంచాయతీ అధికారులకు తెలియజేశారు. వీఆర్వో చింపారావు, మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి మృతుని వివరాలు తెలుసుకొని, బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. సుబ్బారావు మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పోలీసు విచారణ వద్దని తల్లి సీత ప్రకటన ద్వారా తెలియజేశారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా షేక్ రహానాభాను

మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: జిల్లా మహిళా అద్యక్షురాలిగా షేక్ రెహనా భానును జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అల్కలాంబ నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలను అప్పజెప్పినందుకు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కర్గే సోనియ గాంధీ, ప్రియాంక గాంధీ, సయ్యద్ హసీనా, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, తాంత కుమారి, గిడుగు రుద్ర రాజు, మస్తాన్ వలి, షేక్ సైదా, ఇంకా కాంగ్రెస్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు బాధ్యతను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి విధేయురాలుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ పునః వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## బండ్లమూడి పి.హెచ్.సి.లో ల్యాబ్ను ప్రారంబించిన ఎంపిపి

చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి మండలంలోని బండ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి.)లో నూతనంగా ఏర్పాటు చేసిన హెమటాలజీ అనలైజర్ ల్యాబ్లో ఎక్యూప్మెంట్ను శనివారం చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లా డుతూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి ప్రజారోగ్యం మీద దృష్టిసారించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాలు నిర్వహిస్తూ, పేదలకు స్పెషలిష్టు డాక్టర్లుచే కార్పోరేట్ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించేందుకు పి.హెచ్.సి. డాక్టర్లు కృషి చేయాలని ఎంపిపి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేషరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టరు కమల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజల్లోనే ఉండాలి : ఈదా సుధాకర్రెడ్డి

ఒంగోలు, మేజర్న్యూస్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ అధ్యక్షుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా నియమితులైన వాళ్లందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఈదా మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో పార్టీ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామ కమిటీలను బూత్ కమిటీలను కూడా ఈ నెలాఖరులోపు పూర్తి చేసి జిల్లా ఆఫీసుకు పంపించాలన్నారు. పది, పదిహేను రోజుల్లో ఎన్నికల షెడ్యూలు వస్తున్న సందర్భంగా త్వరగా బూత్ కమిటీలను కూడా పూర్తి చేయాలని, అన్ని మండలాల్లో మండల అధ్యక్షులు విధిగా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేయటం, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుల విధివిధానాలు తెలియజేశారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## –ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకురాలు పి ప్రవంతి

చీరాల, మేజర్ న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ పంచాలకురాలు పి ప్రవంతి అన్నారు. మండలంలోని ఈపూరుపాలెం తేజ స్కూల్, చీరాల విజ్ఞాన భారతి, భాష్యం హైస్కూల్‌లను శనివారం ఆమె ఎంఈవో పుల్లెల సుబ్రమణ్ణేశ్వరరావుతో కలిసి సందర్శించి పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రవంతి మాట్లాడుతూ పర్యావరణ హిత జీవన శైలిని విద్యార్థులు అలవర్చుకోవాలని అందుకు తగు శిక్షణా కార్యక్రమాలను త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త పవని భానుచంద్రమూర్తి, ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ, సీఆర్పీలు నాగరాజు, వెంకట రమణ, పాఠశాలల డైరెక్టర్లు చింతక్రింద శ్రీనివాసరావు, భూపేంద్ర, కరిముల్లా, శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులున్నారు.



# ఏపీఐఐసీ చైర్మన్ జంకెను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పిటిసి సాయి

పొదిలి, మేజర్ న్యూస్ : ఏ పి ఐ ఐ సి ఛైర్మెన్ గా నియమితులైన ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ జంకే వెంకట రెడ్డిని ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విషయాల్లో కప్పి సత్కరించి శుభాకాంక్షలు. తెలియజేసిన మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు.



# అద్దంకి బీఎస్పీ అభ్యర్థిగా మందా జోసఫ్

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గ బిఎస్పీ అభ్యర్థిగా మందా జోసఫ్ ను అధిష్టానం ప్రకటించినట్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అద్దంకి నియోజకవర్గ బిఎస్పీ అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అద్దంకిలో పార్టీ బలోపేతానికి, అదేవిధంగా గెలుపుకి కృషి చేస్తానని అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# నాగార్జున రెడ్డిని కలిసిన వైసిపి ప్రజాప్రతినిధులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యే, గిద్ద లూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డిని గోన ఆశీర్వాదం, వారి కుమారుడు, తాటిచర్ల మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు, బాదం గోపాల్, వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం గిద్దలూరులోని ఎమ్మెల్యే నివాసంలో వారు కలిసి ఎమ్మెల్యే నాగర్జున రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రాంతీయ వైద్యశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే అన్నాకు ఆహ్వానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని గిద్ద లూరు శాసనసభ్యులు, మార్కా పురం నియోజకవర్గ వైసీపీ సమన్వ యకర్త అన్నా రాంబాబుని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరి బాబు, పలువురు వైద్యులు ఆహ్వానించారు. మార్కాపురం జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో వైద్యశాల సూపరింటెండెంట్ మరియు పలువురు వైద్యులు ఎమ్మెల్యే అన్నాను కలిసి ఈ నెల 18న ఉదయం 9గంటలకు జరిగే వైద్యశాల ప్రారంబొత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అన్నాను వైద్యులు సన్మానించి ఆహ్వానం పలికారు.



# విలువలతో కూడిన విద్యకు కుటుంబమే పునాది

## ప్రముఖ న్యాయవాది రామకోటయ్య

అద్దంకి, మేజర్ న్యూస్: విలువలతో కూడిన విద్యకు కుటుంబమే పునాది అని ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నందు ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య, చక్రాయపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాది రామకోటయ్య మాట్లాడుతూ పూర్వకాలంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పేవారని, విద్యను పాఠశాలలో నేర్చుకుంటే బుద్ధులు ఇంటి వద్ద నేర్పేవారిని అన్నారు. నేటి ఆధునిక పోకడలతో సనాతన కుటుంబ వ్యవస్థ విచిన్నమై ఉమ్మడి కుటుంబాలు ఈరోజు కంటికి కనిపించకుండా పోయాయన్నారు. అందుకే విద్యార్థులు విద్యను మాత్రమే నేర్చుకుంటూ విలువలను విస్మరిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు పురుకుల ప్రపంచంలో ఉపాధి కోసం పరుగులు తీయడమే కాకుండా తమ పిల్లలకు విలువలు కూడా అలవర్చాలన్నారు. వాసన లేని పువ్వు వ్యర్థం అయినట్లు విలువలు లేని చదువు కూడా అనర్థమేనని అన్నారు. విలువలతో కూడిన విద్య పిల్లలకు అలవర్చుతూ మంచి సమాజం తయారు చేయాలని రామకోటయ్య అన్నారు. ఇందుకు అబ్దుల్ కలాం జీవితమే ఉదాహరణగా తెలిపారు. విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ జి యం అంజయ్య, ఆర్ ఐ అనిల్ కుమార్,అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు కే రవీంద్ర బాబు,వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, సీ బ్యాచ్ ఇన్చార్జి శ్రీహరి, డీన్ కోటయ్య, ఏ ఓ నారాయణస్వామి తదితరులు అన్నారు.




# జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు

## నాన్నను ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తారు

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో

## మాజీ ఎమ్మెల్యే తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి

పొదిలి, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక నాల్గవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కందుల తనయుడు విగ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తన తండ్రి కందుల నారాయణరెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు



కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సమంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, గొట్ల గట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ ,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షాబీర్, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి మాజీ వార్డ్ సభ్యులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎంఇఓ కొండారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం మండల రెండవ విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి సందర్శించి రికార్డులు తనిఖీచేసి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులి విద్యార్థుల తల్లిదండ్రులతో యంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులకు ఇరవై అయిదు శాతం



సీట్లు విద్యార్థులకు ఉచితంగా కేటాయిస్తున్నట్లు అదేవిధంగా ప్రభుత్వం బైజుస్ ట్యాబులు, డిజిటల్ విద్య, ఐఎఫ్‌సి ఫ్యానెల్ ద్వారా నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నట్లు అందుకనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భోదించాలని సూచించారు. పాఠశాల సముదాయం సమావేశాల్లో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు తెలియజేయాలని మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత పాటించాలని నూరుశాతం విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేసేవిధంగా కృషిచేయాలని సూచించి ఈనెల 19, 20 తేదీల్లో పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు, గణితం, సైన్సు ఉపాధ్యాయులకు సోమవారం, హిందీ, ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు మంగళవారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు యంఇఓ ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యంఇఓ కొండారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఐ,ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలి సీఐ,ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున, కోటయ్యలను శనివారం మండల, పట్టణ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై లకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐ ఎస్ఐలను కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు,మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, కొండాయపాలెం సర్పంచ్ సన్న బోయిన సుబ్బారావు యాదవ్, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు దివ్యల మురళి, మైనార్టీ నాయకులు మౌలాలి, ముల్లా బుచ్చిబాబు, ముల్లా ఖయ్యూం, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శీను, బొడ్డు సుబ్బయ్య తదితరులు ఉన్నారు.





## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

### - జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో శనివారం వాహనదారులకు నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా రోడ్డు



ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వాహనదారులు గాయపడే తీరు దృశ్య రూపంలో వాహనదారులకు వివరించి చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిస హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనదారులకు సిఐ సోమయ్య సూచించారు.

## నాగార్జున రెడ్డిని కలిసిన అర్ధవీడు వైసిపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, సమన్వయకర్త మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డిని గిద్దలూరు ఆయన నివాసంలో అర్ధవీడు మండలం గన్నెపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.

## మాంటిస్సోరిలో జేసిఐ మోటివేషన్ తరగతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మాంటిస్సోరి స్కూలు నందు 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జేసిఐ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి





స్కూల్ కరస్పాండెంట్ శబరినాథ్ అధ్యక్షత వహించారు. జెసిఐ 26వ జోన్ ప్రెసిడెంట్, జోనల్ ట్రైనర్ కృష్ణ భాస్కర్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్క విద్యార్థి తన జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని ఆ లక్ష్య సాధన కోసం నిరంతరమైనటువంటి శ్రమతో, పట్టుదలతో ప్రయత్నం చేయాలని సూచించారు. నేటి సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని, విద్యార్థులకు సామాజిక మాధ్యమాల వలన కలిగే నష్టాన్ని వివరించి సామాజిక మాధ్యమాల నుండి దూరంగా ఉండేందుకు తగు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ ఒంగోలు ప్రెసిడెంట్ కే.వరుణ్ కుమార్, ట్రెజరర్ ఎం.నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. జేసిఐ 26వ జోన్ ప్రెసిడెంట్ కృష్ణ భాస్కర్‌ను కరస్పాండెంట్ శబరినాథ్, ప్రిన్సిపల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ బాబు సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీఐఐసీ చైర్మన్ జంకెను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్ : ఏ పి ఐ ఐ సి ఛైర్మెన్ గా నియమితులైన ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డిని ఆయన నివాసంలో వాక సుబ్బారెడ్డి గుంటూరు పిచ్చిరెడ్డి వాక రవితేజ రెడ్డి పి శ్రీనివాస్ రెడ్డి కే శ్రీనివాస్ రెడ్డి కలశం అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి విషయాల్లో కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## నరసింహం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన గునుపూడి



పొదిలి, మేజర్ న్యూస్ మండలంలోని ఈగల పాడు గ్రామానికి చెందిన పెమ్మన నరసింహం భౌతిక కాయాన్ని శనివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జిసి సుబ్బారావు, గునుపూడి మధుసూదన్ రావులు సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

# అపోహలతోనే వైకాపాలో కలకలం

### - అధికారుల తప్పిదంతోనే బదిలీల వేటు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : నాగులుప్పలపాడు మండలంలో ఇటీవల జరిగిన అధికారుల బదిలీల వ్యవహారం ఇప్పుడు వైకాపా నాయకుల మధ్య అపోహలు నెలకొని రాజకీయ కలకలం మొదలైంది. మండలంలో అధికార పార్టీలోని రెండు వర్గాల నాయకులు మధ్య విభేదాలు రచ్చకెక్కినాయి. వెరసి ఓ వర్గం నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని నియోజకవర్గ సమన్వయకర్త మంత్రి మెరుగు నాగార్జున పైనే ఆరోపణలు సందించారు. వైయస్సార్ క్రాంతి పదం మండల ఏటీఎం రవి బదిలీ వెనక సొంత పార్టీలోనే మరో వర్గానికి చెందినవారి హస్తం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. కానీ అసలు విషయం ఏమిటంటే మట్టిగుంట ఓమెవరం గ్రామాలలో స్వయం సహాయక గ్రామ సంఘాల పరిధిలో ఉండే నిధులను ఆయా గ్రామాల గ్రామ సంఘం అధ్యక్షులు మింగేసి డ్వాక్రా గ్రూపు మహిళలకు శఠగోపం పెట్టారు. ఆ విషయంలో ఏబీఎన్ రవి అక్రమాలకు పాల్పడిన గ్రామ సంఘం అధ్యక్షులపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా సమయం దాటవేశారు. దాంతో ఆ గ్రామాల వైసీపీ నాయకులు జిల్లా ఉన్నతాధికారులను కలిసి చర్యలు తీసుకోవాలని కోరారు దాంతో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపిఎం రవిపై బదిలీ వేటు పడింది. ఈదుమూడి, ఒమ్మెవరం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న బెన్ హర్ ఆయా గ్రామాలలోని మహిళా వాలంటీర్ల పట్ల అనుచితంగా ప్రవర్తించారు. దాంతో ఆయా మహిళా వాలంటీర్లు కుటుంబ సభ్యులతో ఏకంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను కలిసి కార్యదర్శి బెనహర్ పై ఫిర్యాదు చేశారు. దాంతో తక్షణమే కలెక్టర్ దినేష్ కుమార్ బెనహర్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో ఆ అధికారుల బదిలీల వెనుక సొంత పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు ప్రధాన పాత్ర పోషించినట్లుగా ఊహించుకున్న మరో వర్గం నాయకులు దీనిని తీవ్రంగా ఖండిస్తూ బదిలీ చేసిన అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పట్టుబట్టారు. మండలంలో తమకు రాజకీయ గుర్తింపు తగ్గుతుందని, నిన్న మొన్నటి వరకు మండలంలో రాజకీయంగా చక్రం తిప్పిన తమకు గుర్తింపు లభించడం లేదంటూ తమ రాజకీయ హవా కొనసాగడం లేదని చెప్పుకుంటున్నారు.ఆ క్రమంలోనే శుక్రవారం రాత్రి మద్దిరాలపాడు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై మండలంలోని ఓ ప్రధాన నాయకుడిపైనా ఏకంగా నియోజకవర్గ సమన్వయకర్త మంత్రి మేరుగ నాగార్జున పై విమర్శలు, ఆరోపణలు గుప్పించారు. మంత్రి వ్యవహార శైలిని తప్పుపట్టారు. పూర్తిస్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండానే ఏకపక్షంగా సమావేశం నిర్వహించుకుని ఓవైపు బ్లాక్ మెయిల్ చేస్తూ మరోవైపు బెదిరింపు సంకేతాలను జారీ చేస్తూ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోపణలు ఇప్పుడు మండలంలో రాజకీయ చర్చకు దారి తీసింది. ఇదిలా ఉంటే సిట్టింగ్ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తో అంటకాగిన పలువురు నాయకులు ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ను పార్టీ అధిష్టానం నిరాకరించి మంత్రి మేరుగ నాగార్జునకు నియోజకవర్గం సమన్వయకర్తగా బాధ్యతలను అప్పజెప్పింది ఆయన నియామకాన్ని ఓర్చుకోలేని సిట్టింగ్ ఎమ్మెల్యే వర్గీయులు మంత్రిపై లేనిపోని అవగాహన రాహిత్య ఆరోపణలు చేయటం సరికాదని మరో వర్గం నాయకులు అంటున్నారు. ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీలను కూడా ఎవరో కావాలనే బదిలీ చేయించారని చెప్పుకుంటున్న వారి రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నా అంటున్నారు. ఇన్ని రోజులు రాజకీయం చేశామని చెప్పుకుంటున్న వారి వారి రాజకీయ పరిజ్ఞానం ఎంతుందో ఇట్టే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. పోటీపడి పార్టీ అభివృద్ధికి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి తప్ప వారి స్వలాభం కోసం ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీ పరువును బజారుకీర్చటం సమంజసం కాదని హితవు పలికారు.

## మాదిగ ఉపకులాల ఆత్మీయ సభ కరపత్ర ఆవిష్కరణ

అద్దంకి, మేజర్ న్యూస్ : ఈనెల 28వ తేదీన జరగనున్న మాదిగ ఉప కులాల ఆత్మీయ సభ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఆలూరు చిరంజీవి మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వర్గీకరణ, అభివృద్ధి వంటి పలు అంశాలపై ఈనెల 28వ తేదీన అద్దంకి పట్టణం



లోని అంబేద్కర్ భవనం నందు జరిగే మాదిగ ఉపకులాల ఆత్మీయ సభ కార్యక్రమానికి ఉసిరిపాటి బ్రహ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. కావున ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గం లో ఉన్నటువంటి మాదిగలు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి నాగేశ్వరరావు, సామేలు, పత్తిపాటి నాగయ్య, సామ్సన్, హర్ష, వెంకటేశ్వర్లు, విన్సెంట్, బాబురావు, డేవిడ్, ఆనంద్, త్రిపుర, దాసు, తదితరులున్నారు.

## జగనన్న ఇండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### కనిగిరి రెవిన్యూ డివిజన్ అధికారి జాన్ ఎర్విన్



పొదిలి ,మేజర్ న్యూస్ : జగనన్న ఇండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కనిగిరి రెవిన్యూ డివిజన్ అధికారి జాన్ వెర్విన్ అన్నారు. శనివారం ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం 3వ సచివాలయంను పరిశీలించి పేదలందరికీ ఇళ్ళ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఫ్రీ హెల్డ్ అసైన్మెంట్ భూముల సర్వేను అధికారులును అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొంత ఆలస్యం అయినా వాటిని అధిగమించడం జరిగిందని అధికారులు తెలిపారు. పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, విఆర్వో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన బిల్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ సీఎండీ సంతోష్‌రావు శనివారం ఒంగోలు వచ్చారు. విద్యుత్ శాఖాధికారుల సమీక్ష నిమిత్తం విచ్చేసిన సంతోష్‌రావును మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు. చెన్నయ్యతో పాటు సంఘం ఉపాధ్యక్షులు వెంకట్రావు, మాల మహానాడు జిల్లా కమిటీ సభ్యులు లింగంగుంట కార్తీక్, లింగంగుంట నారాయణ, మాల మహానాడు కార్యకర్తలు ఉన్నారు.



## స్వామి గెలుపును ఎవరూ ఆపలేరు

### - కొండపి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ బ్రహ్మయ్య చౌదరి

పొన్నలూరు, మేజర్‌న్యూస్: వైసీపీలో ఐదుగురు అభ్యర్థులు మారినా స్థానిక ఎమ్మెల్యే స్వామి మాత్రం లోకల్ అంటూ ప్రజల వద్ద నమ్మకాన్ని చురగొన్నారని కొండపి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి తెలిపారు. శనివారం ఆయన తన నివాసంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వామి మీద వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ మంగళగిరిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సురేష్ తన అక్రమాలకు అండగా వుండే అధికారులను వేసుకుంటున్నారని ఆరోపించిన విషయం విధితమే. కాగా నేడు వైసీపీ నాయకులు గుమ్మడి కాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు మీరు ఎందుకు ఉల్లికిపడుతున్నారని నిలదీశారు. ఎమ్మెల్యే స్వామి సింగరాయకొండ తహసీల్దార్ కార్యాలయంలో వారం రోజుల వ్యవధిలో ముగ్గురు అధికారులను మార్చి కొత్త వ్యక్తి ని తెచ్చిన విషయం నిజం కాదా. అధికార యంత్రాంగం అడ్డుపెట్టుకొని ఇలా వ్యవహరించడం ఏమౌతుందో వైసీపీ నాయకులే తెలపాలి. గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మమకేమై వారి మంచి చెడ్డలు, బాగోగులు చూసే ఎమ్మెల్యే స్వామి ఎక్కడ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలని ఇప్పటికీ చూడని మీ మంత్రి ఎక్కడ. మండల ఎస్సి సెల్ నాయకులు గంధం నరసయ్య మాట్లాడుతూ ఇక వైసీపీ నాయకులు అవినీతి గురించి మాట్లాపుతున్నారు. మీ ఏ చర్చలకు పిలిచినా, ఏ సవాల్ విసిరిన తెలుగుదేశం పార్టీ ఎపుడూ సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము. మీ మంత్రి మీరు ఇప్పటికీ మా తెలుగుదేశం పార్టీ హయాంలో మొదలుపెట్టిన బిల్డింగ్‌లో మీ పార్టీ మీటింగ్ లుపెట్టుకుంటున్నారని గుర్తుపెట్టుకొండని సూచిస్తున్నాం. టీడీపీ నాయకులు కాలే నరేంద్ర మాట్లాడుతూ పార్టీ చేరికల మీద మాట్లాడుతున్నారు మీ వైసీపీ నాయకులు మొన్న సింగరాయకొండ మండలంలోని నిన్న మండలంలోని నాగిరెడ్డి పాలెం పంచాయతీలో మా తెలుగుదేశం పార్టీ నుంచి మీరు వేసిన సవాల్ స్వీకరించి మరి తెలుగుదేశం పార్టీ వీడియో వదిలింది. నాగిరెడ్డి పాలెం గ్రామంలో ఉన్నవాళ్లకే వైసీపీ పార్టీ కండువాలు ఇద్దరి ఇంచార్జి లతో కప్పించిన మాట వాస్తవం అని అలానే గ్రామానికి సంభందం లేని వాళ్ళను కూడా గ్రామాల్లోకి తెచ్చి మీరు కండువాలు కప్పిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాం. మీ వైస్సార్సీపీ పార్టీ లో చేరే వారు లేక ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నారని ప్రజలు నవ్వుకునే స్థాయికి వైసీపీ పార్టీ ఉందంటే ఏమనలో మాకు కూడా అర్థం కావడంలేదు. గురిగింజ నలుపు తనకు తెలియదనట్లు నియోజకవర్గంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీ వైసీపీ పార్టీ. మీరు అది మరచి ప్రవర్తిస్తే ప్రజలు మిమ్మల్ని శాశ్వతంగా ఇంట్లో పడుకోపెడతారన్న విషయం గుర్తుపెట్టుకోవలని హితవు పలుకుతున్నామన్నారు.



# చంద్రబాబుకు స్వాగతం పలికిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంకొల్లులు జరిగిన తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా..కదలిరా కార్యక్రమంలో కందుకూరు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంతకముందు నాగేశ్వరరావు టిడిపిఅధినేత నారా చంద్రబాబునాయుడును ఘనస్వాగతంపలికారు. చంద్రబాబుకు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు ఎప్పుడొచ్చినా మేము సంసిద్ధం: ఇంటూరి

### - గ్రామగ్రామాన ఇంటూరి నాగేశ్వరరావు పర్యటనలు

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎన్నికలు ఎప్పుడొచ్చిన తాము సంసిద్ధంగా ఉన్నట్లు టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కందుకూరు తెలుగుదేశం పార్టీలో ఫుల్ జోష్ మొదలైంది. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గ్రామ గ్రామాన తిరుగుతూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ, ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. ఆ గ్రామంలో పార్టీ పరిస్థితి, జరగబోయే చేరికలకు సంబంధించి నాయకుల మధ్య సమన్వయం, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. శుక్రవారం రాత్రి కందుకూరు మండలంలోని బలిజిపాలెం గ్రామంలో పార్టీ ముఖ్య నేతలతో ఇంటూరి నాగేశ్వరరావు సమావేశమై మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల మధుబాబు, ఏకాంబరం వెంకటరావు, ఏకాంబరం నాగేశ్వరరావు, తోకల రామచంద్రయ్య, దార్ల శ్రీను, సాధు వేణు,



నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు రావుల రవి, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో అభివృద్ధి పనులకు భూమి పూజ





అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆలయ సమీపంలో డార్మెటరీ, నిత్య అన్నదానం, అతిథిగృహం నిర్మాణ పనులకు సుమారు 1.20 కోట్లు దాతలు సహకారం అందిస్తుండగా మహా మండపం విస్తరణ పనులకు ఆలయ నిధులతో పాటు సర్వశ్రేయోనిధులు కలిపి 30 లక్షలు మంజూరైనట్లు ఆలయ ఈవో కోటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, ఆలయ చైర్మన్ నర్రావుల కొండలు, పాలకమండలి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఆటో డ్రైవర్లను హెచ్చరించిన ఎస్సై కోటయ్య

పొదిలి, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కోటయ్య హెచ్చరించారు. శనివారం స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. పార్కింగ్ చేసే ఆటోలను రోడ్డు మార్జిన్ లో మాత్రమే ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిలుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించినట్టయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్‌ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా జరిగిన శ్రీ గాయత్రీ ఫుడ్ ఫెస్టివల్

### - ఫుడ్ ఫెస్టివల్ ఐక్యతకు స్ఫూర్తిదాయకం

### -చైర్మెన్ సి.హెచ్.రామకృష్ణ రావు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ గాయత్రీ డిగ్రీ కళాశాల నాల్గవ సెమిస్టర్ బి.సి.ఏ విద్యార్థులు ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రీ ఫుడ్ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అధితిధిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ శ్రీ.సి.హెచ్.రామకృష్ణ రావు పాల్గొన్నారు. ముందుగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను సందర్శించి విద్యార్థులు ఏర్పాటు



చేసిన కేకును కట్ చేసి, ఫుడ్ ఫెస్టివల్ మహోత్సవ కార్యక్రమము ప్రారంభించారు. ప్రతి ఒక్కరి ప్రేమానురాఘాలను ఒకరినొకరు పంచుకొని అప్యాయతతో అందరూ కలసి వివిధ రకాల రుచులను పంచుకోవడం విద్యార్థులు జీవితంలో మరుపురాని అనుభూతి అని రామకృష్ణ పేర్కొన్నారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల డైరెక్టర్ .సి.హెచ్.భరద్వాజ్ మాట్లాడుచు వివిధ రకాల వంటకాలను విద్యార్థులు శ్రమించి స్వతహాగా



తయారు చేసి అధ్యాపకులకి, వారి తోటి విద్యార్థులకు వడ్డించి వారి ఆప్యాయతను చూపటం విద్యార్థులు ప్రేమానురాగాలకు నిదర్శనమని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.గీతా శ్రీనివాసరావు ఫుడ్ ఫెస్టివల్ ను ఉద్దేశించి మాట్లాడుచు విద్యార్థులు నిరంతరం తరగతి బోధనలకు మాత్రమే పరిమితం కాకుండా వారి మానసిక ఉల్లాసానికి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ఇలాంటి వినూత్న కార్యక్రమాలకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపినారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో శ్రీగాయత్రీ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఎస్.ఉషాచంద్రిక ,అధ్యాపకులు, బి.సి.ఏ నాల్గవ సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లూ మాక్స్ కంపెనీకి 50 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపిక

కందుకూరు, మేజర్‌న్యూస్: చెన్నైలోని శ్రీ పెరంబూర్ పారిశ్రామిక కేంద్రంలో ఉన్న ఎస్.ఎల్ లు మాక్స్ ఆటోమొబైల్ తయారీ కంపెనీకి మూడు బ్రాంచీలకు చెందిన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు 50 మంది ఎంపికయ్యారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలోని పలు దేశాలలో విస్తరించిన హుండాయ్ కంపెనీ ఇండియాలో ఒక బ్రాంచి ఉంది. దీనిలో కారు తయారీకి అన్ని రకాల విడి భాగాలను సరఫరా ఎస్.ఎల్ లు మాక్స్ చేస్తుంది. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రాంచీల నుండి 62 మంది ఇంటర్వ్యూలు హాజరు కాగా 50 మందిని ఎంపిక చేసుకున్నట్లు మెయిల్ ద్వారా సమాచారం అందినట్లు విజయ్ వెల్లడించారు. మొదటి ఆరు నెలల కాలంలో 2.5 లక్షల వేతనంతో పాటు వసతి,భోజనం కంపెనీ అందజేస్తుందన్నారు. ఏడో నెల నుంచి వేతనం ప్యాకేజీ నాలుగు లక్షలకు పెరుగుతుందని కంపెనీ అధికారులు సమాచారం ఇచ్చారని ఆయన చెప్పారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సంక్షోభం నెలకొని ఉన్న క్లిష్ట తరుణంలో ఒకే ప్రముఖ కంపెనీకి 50 మంది ఎంపికయ్యాలా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్, ప్లేస్ మేంట్ విభాగం లెక్చరర్లు కృషిని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు. ఎంపికైన విద్యార్థులు మంచి నడవడికతో కంపెనీ అధికారుల సూచనలను సక్రమంగా అమలు చేసి కాలేజీ ప్రతిష్టను పెంపొందించాలని ఆయన ఉద్బోధించారు.



## ఇంటూరినాగేశ్వరరావును కలిసిన ముస్లీంలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని 7వ వార్డు కు చెందిన సయ్యద్ జాకీర్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన మక్కా దర్శించుకుని వచ్చి అక్కడినుంచి తెచ్చిన పవిత్రమైన జలం జమ్ జమ్ నీళ్లను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు అందజేసిన అనంతరం దువా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, నాయకులు షేక్ మున్నా, షేక్ రూబీ, సయ్యద్ జహీర్, షేక్ సలీం, షేక్ యూనుస్, షేక్ జమీల్, షేక్ రసూల్ బాషా ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రథ సప్తమి వేడుకల్లో పొన్నూరికి అరుదైన గౌరవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానాలలో శుక్రవారం నిర్వహించిన రథసప్తమి వేడుకలలో ఒంగోలుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులకు అరుదైన గౌరవం దక్కింది. రథసప్తమి సందర్భంగా ఒకే రోజు నిర్వహించే ఏడు వాహన సేవలలో మూడువాహన సేవలకు పొన్నూరు శ్రీనివాస్ వ్యాఖ్యానాన్ని అందించారు. తిరుపతిలోని గోవిందరాజ స్వామి దేవస్థానంలో ఉదయం హంస వాహన సేవకు ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. అలానే తిరుమల కొండపై జరిగిన రథసప్తమి వేడుకలలో సాయంత్రం కల్పవృక్ష వాహన సేవకు, రాత్రి చంద్రప్రభ వాహన సేవకు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని అందించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాషిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానాలలో వేలాది భక్త జన సందోహం మధ్య తన వ్యాఖ్యాన మాధుర్యాన్ని అందించిన పొన్నూరు వెంకట శ్రీనివాసులు పలువురు ఆధ్యాత్మిక వేత్తలు అభినందించారు. గతంలో కూడా శ్రీశైల పుణ్య క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన పాగాలంకరణ సేవకు, దసరా సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ దేవస్థానంలో ఉపన్యాసం చేసి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్న పొన్నూరు వేంకట శ్రీనివాసులును ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, కోశాధికారి కె.వి.రమణారెడ్డి, సంఘ సభ్యులు, అన్నమయ్య సంగీత సంస్థ అధ్యక్షులు ఐ. మురళీకృష్ణ, ఎజ్జిన సాహితీ సంస్థ అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, గీతామందిరం భక్తబృందం అభినందించారు.



# ఎన్నికలకు ముందు నిద్ర లేచావా బాలినేని: షేక్ రియాజ్

ఎన్నికల కోసమే ఇళ్ల పట్టాల పంపిణీ డ్రామా

నిజమైన పేదలకు స్థలాలు ఇవ్వండి, స్వాగతిస్తాం

గెలుపు గుర్రాలకే జనసేనలో సీట్లు కేటాయింపు

జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్‌గా నియమితులైన జడ బాలనాగేంద్రంకు ఆత్మీయ అభినందనలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాలినేని మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, 25 వేల ఇళ్ల పట్టాల పంపిణీ డ్రామాలను ప్రజలు వచ్చే ఎన్నికల్లో తిప్పికొడతారని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఎద్దేవా చేశారు. జనసేన ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా నియమితులైన జడ బాలనాగేంద్రంకు శనివారం ఒంగోలులో కాపు కల్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో షేక్ రియాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతం చేయాలంటే జనసేన, టిడిపి ఉమ్మడి కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రభుత్వంలోనే ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. టిడిపి, జనసేన పొత్తులో ఇంకా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎమ్మెల్యే సీట్లను ఇంకా ప్రకటించలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు సోషల్ మీడియాతో వస్తున్న సీట్లు కేటాయింపు ప్రచారం అవాస్తమన్నారు. అధినేత పవన్ కల్యాణ్ నోటి నుండి వచ్చే మాటే ఫైనల్ అన్నారు. అప్పటి వరకు అవాస్త ప్రచారం నమ్మొద్దని సూచించారు. జనసేనలో గెలుపు గుర్రాలకే సీట్లు కేటాయింపులు జరుగుతాయని, పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 ఎమ్మెల్యే సీట్లును జనసేన, టిడిపి కైవసం చేసుకోవాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. 160 సీట్లను గెలుచుకొని ఏపీలో జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఒంగోలులో బాలినేని డ్రామాలను ప్రజలు నమ్మరు అని స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడాహుడిగా 25 వేల మందికి పట్టాలు పంపిణీ అంటూ ఇప్పుడు నిద్ర లేచి హడాహుడి చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. పేదల పట్టాల్లో కూడా వైసీపి నాయకులు, కార్యకర్తలు కన్నేసి కాజేయాలని పన్నాగం పన్నారన్నారు. ఆస్తులు వున్న వారు కూడా వైసీపి నేతలు, కార్యకర్తలు జగనన్న ఇళ్ల స్థలాలు కోసం పెట్టుకున్నారని వివరించారు. పట్టాల పంపిణీ పాదర్శకంగా జరగాలని సూచించారు. లేదంటే మా ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల పట్టాల పంపిణీపై ఎంక్వాయిరీ వేస్తామని షేక్ రియాజ్ స్పష్టం చేశారు.

### నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: బాలనాగేంద్రం

పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు నిరంతరం కృషి చేస్తానని నూతనంగా నియమితులైన జనసేన జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడా బాలనాగేంద్రం అన్నారు. కాపు కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్‌తో పాటు పార్టీ ముఖ్య నేతలు బాలనాగేంద్రంకు ఘనంగా సన్మానం చేశారు. రెట్టింపు ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి అధిష్టానం అదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను ప్రతీ ఒక్కటి విజయవంతంగా నిర్వహిస్తానని నాగేంద్రం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయి బాబా, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, సంతనూతలపాడు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కందుకూరి బాబు, కొండేపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ మనోజ్ , కనిగిరి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, మొహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, కందుకూరి వాసు, సింగరాయకొండ మండల అధ్యక్షులు అయినాబత్తిన రాజేష్, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ నివేశన స్థలం: ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అర్హత ఉన్న ప్రతి పేదవానికి నివేశన స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులో సచివాలయాల్లో జరుగుతున్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బాలినేని స్వయంగా పర్యవేక్షించారు. నగర పాలక సంస్థ పరిధిలోని సచివాలయాలను బాలినేని సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ పేదవానికి పట్టా తొ పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలని కృతనిశ్చయం తొ ఉన్నానని తెలిపారు. అడ్డంకులు ఎన్ని సృష్టించినా దేవుడి దయవలన అన్నిటిని అదిగమించి నేడు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నామన్నారు. నాలుగూ ఐదు రోజుల్లో ముఖ్యమంత్రి చేతులమీదుగా అందరికి పట్టాలు అందజేస్తామన్నారు. పేదల విషయంలో నీచ రాజకీయాలు చేయడం జూగుపస్కాకరం అన్నారు. చేతనైతే చేయుత నందించ్చాలే గాని వారి జీవనానికి అవరోదాలు కలిగించేకూడదని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలతో పేదలకు మంచి చేస్తున్నారని గుర్తు చేశారు.

## నేడు ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివవాసులురెడ్డి నేడు ఒంగోలుకు రానున్నట్లు కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు రామ్ నగర్ రెండో లైన్‌లో ఉన్న మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సాయంత్రం 5.30కి ఒంగోలులో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ దగ్గర ఏపి మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 7 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో హెడ్‌కానిస్టేబుల్ సత్తా

### అభినందించిన జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: 5వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన హెడ్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అభినందించారు. ఫిబ్రవరి 8, 11 తేదీలలో హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 5వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున 50-54 ప్లస్ ఏజ్ గ్రూప్ విభాగంలో ప్రకాశం జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ పాల్గొని లాంగ్ జంప్‌లో సిల్వర్, ట్రిపుల్ జంప్‌లో కాంస్య పతకాలు సాధించారు. మే నెలల ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అర్హత సాధించినందుకు శనివారం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి మెడల్స్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఆసక్తితో నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని ఇనుమడింపజేయడం గర్వకారణమన్నారు.



## బాలినేనికి నగర మహిళా నూతన కమిటీ కృతజ్ఞతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసీపి నగర కమిటీ మహిళా విభాగంలో నూతనంగా పదవులు పొందిన నేతలు మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. ఒంగోలులో బాలినేని గెలుపుకు కృషి చేస్తామన్నారు. బాలినేనిని కలిసిన వారిలో మేయర్ గంగాడ సుజాత, వైఎస్ఆర్సిపి మహిళ నాయకులు పురిని ప్రభావతి, నగర మహిళా అధ్యక్షురాలు సువర్ణ, నాయకులు బైరెడ్డి అరుణ, ప్రధాన కార్యదర్శి చిట్టిబోయిన రమణ, రావులపల్లి కృష్ణవేణి, పోతంశెట్టి వెంకటరత్నం, మాధవి, సాహిత్య విభాగం డైరెక్టర్ జ్యోతి, బత్తుల మరియమ్మ, రమణమ్మ, కోటేశ్వరమ్మ, గృహలక్ష్మి, కోటేశ్వరమ్మ, హైమావతి, నిర్మల, అంజలి, తదితరులు ఉన్నారు.



## లిక్కర్ తీసుకెళ్తున్న మాజీ సైనికుడు అరెస్టు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిమితికి మించి లిక్కర్ తీసుకెళుతున్న మాజీ సైనికుడిని రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు అరెస్టు చేశారు. రాబోయే ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో తాను తన సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజమండ్రికి చెందిన కంచర్ల విజయానంద్ అనే వ్యక్తి మొత్తం 13 ఫుల్ బాటిల్స్‌ని తీసుకుపోతుండగా అతనికి అనుమతి లేనందువలన ఆ బాటిల్స్ సీజ్ చేసి, అరెస్ట్ చేసి కేసు కట్టారు. ఈ తనిఖీల నందు సిబ్బంది చీరాల ఎస్సై సిహెచ్ కొండయ్య, హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుళ్లు వాసు బాబు, బాలాజీ, బ్రహ్మయ్య, రాంబాబు, కె.వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైళ్లలో నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులు అరెస్టు

గత సంవత్సర కాలంగా సింగరాయకొండ ఒంగోలు చీరాల రైల్వే స్టేషన్‌లలోనూ, రైళ్లలోనూ నేరాలు చేస్తున్నటువంటి గోవిందు, శివ అనే వ్యక్తులను శనివారం ఉదయం అరెస్ట్ చేయడమైనది. వారు గత సంవత్సర కాలంలో ఏడు నేరాలు చేసి ప్రయాణికుల వద్ద నుంచి ఏడు సెల్ ఫోన్లు మరియు నగదు దొంగిలించినారు, వాటిని ఈరోజు వారి వద్ద నుంచి రికవరీ చేసి, వారిని జ్యుడిషియల్ రిమాండ్ పంపారు. వారిని అరెస్ట్ చేయటంలో చీరల ఎస్సై సిహెచ్. కొండయ్య, సిబ్బంది దేవరకొండ శ్రీనివాసరావు షేక్ బాబు రాము వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

SRUTHI COLLEGE OF NURSING
GULLAPALLI- 522 309.
Cherukupalli (M), Bapatla (Dist),
Contact : 7032668855, 8897150503
Invite applications for admission in to M.Sc.
Nursing Courses for the academic year
2023 -2024
Both Females & Males.
(Under Management Quota)
Eligibility for M.Sc.: B.Sc.(N), P.B.Sc. (N), Pass